Email : telanganaveenaoffcial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..








epaper.telanganaveena.com గురువారం 10 ఏప్రిల్ 2025 సంపుటి :2 సంచిక: 196 హైదరాబాద్ పేజీలు: 8 రూ.3/-


## మహావీర్ జయంత్యుత్సవంలో ప్రధాని మోడీ



- భారతదేశంలో జైనానిది విడదీయలేని బంధం
- ఉగ్రవాదం లాంటి సవాళ్లకు జైనమత విలువలే సమాధానం

2

## దేశానికి ఆదర్శంగా తెలంగాణ కులగణన







- కులగణన తేలితేనే ఆయావర్గాలకు న్యాయం
- వారి వాటా వారికి దక్కడంలో అవకాశం
- అలాంటి ప్రయత్నాలను అడ్డుకుంటున్న బిజెపి
- రాజ్యాంగ స్ఫూర్తిని కాలరాస్తున్న బిజెపి, ఆర్ఎస్ఎస్
- అహ్మదాబాద్ కాంగ్రెస్ సదస్సులో రాహుల్

2




- వరుసగా రెండోసారి రెపోరేటు 0.25 శాతం మేర తగ్గింపు
- తగ్గనున్న గృహ, వాహన రుణాల వడ్డీల భారం
- ద్రవ్యపరపతి కమిటీ నిర్ణయాలు ప్రకటించిన గవర్నర్ మల్హోత్రా
- బంగారం రుణాలపై ఆంక్షలు విధించే యోచనలో ఆర్‌బిఐ

## కీలక వడ్డీరేట్లను సవరించిన ఆర్‌బిఐ...




2

## ఏదో ఒకరోజు మోడీ దేశాన్ని అమ్మేస్తారు

2

- ప్రభుత్వ సంస్థలన్నీ ప్రైవేట్ పరం అవుతున్నాయి
- ఎన్నికల సంస్థలు కూడా మోడీ గుప్పిట చిక్కుకున్నాయి
- బ్యాలెట్ పోరే దేశానికి శ్రీరామరక్ష
- అహ్మదాబాద్ కాంగ్రెస్ సభలో మల్లికార్జున ఖర్గే



## తిరుపతి-పాకాల-కాట్పాడి డబ్లింగ్ పనులు - కేంద్ర కేబినేట్ ఆమోదం: అశ్వినీ వైష్ణవ్

న్యూఢిల్లీ,ఏప్రిల్9(తెలంగాణ వీణ):

తిరుపతి-పాకాల-కాట్పాడి మధ్య 104 కిలోమీటర్ల మేర డబ్లింగ్ పనులకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపిందని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. ఎపిలో పలు రైలు మార్గాల ఆధునీకరణకు ఆమోదం లభించిందన్నారు. రూ.1,332 కోట్లతో తిరుపతి-పాకాల-కాట్పాడి డబ్లింగ్ పనులు వేగంగా జరుగుతున్నాయని చెప్పారు. దిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో ప్రాజెక్టులకు సంబంధించిన వివరాలను కేంద్ర మంత్రి వివరించారు. తిరుపతి-పాకాల-కాట్పాడి డబ్లింగ్ పనులతో పర్యాటకంగా ఎంతో అభివృద్ధి జరిగేందుకు ఆస్కారం ఉంటు-ంది. లక్షల సంఖ్యలో పర్యాటకులు వస్తారు. తిరుపతి, శ్రీకాళహస్తి, చంద్రగిరి కోట తిరుపతి-పాకాల-కాట్పాడి డబ్లింగ్ ప్రాంతంలోనే ఉన్నాయి. తిరుపతి-వెల్లూరు మార్గం వైద్య, విద్య పరంగా ఎంతో కీలకం. తిరుపతి-పాకాల-కాట్పాడి డబ్లింగ్ పనులతో 400 గ్రామాల్లోని 14 లక్షల మంది జనాభాకు లబ్ధి చేకూరుతుంది.

## ఆయనను తప్పిస్తేనే దేశానికి మోక్షం

- మోడీత దేశానికి తీవ్ర నష్టం
- రాహుల్ ఆదేశాలతో కులగణన చేపట్టాం
- తెలంగాణ విముక్తికి పటేల్ కారణం
- తెలంగాణ ఇచ్చిన సోనియా ధన్యవాదాలు

అహ్మదాబాద్ కాంగ్రెస్ సభలో రేవంత్ వ్యాఖ్యలు



2





## ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అటకెక్కించారు

- ఒక్క హామీ లమలు చేయలేక చతికిల పడ్డారు
- కెసిఆర్‌ది సాగుభాష ..రేవంత్‌ది చావు భాష
- బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు

సంగారెడ్డి,ఏప్రిల్9(తెలంగాణ వీణ):

కేసీఆర్‌ది సాగు భాష అయితే.. రేవంత్ రెడ్డిది చావు భాష అని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. రేవంత్ రెడ్డివి మాటలు తప్ప చేతలు లేవన్నది ప్రజలకు అర్ధమయి పోయిందన్నారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని అయినా నెరవేర్చారా అని ప్రశ్నించారు.



2

Email : telanganaveenaofficial@gmail.com
Title Code : 12280
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..

# సంపాదకీయం

## వడ్డీలు..పన్నుల్లో హేతుబద్ధత ఉండాలి !

ఆర్‌బిఐ ద్రవ్య పరపతి విధానం కారణంగా కొంత వెసులబాటు కలుగుతోంది. అయితే ఇది మరింతగా ప్రజలరు ఆదుకునేలా ఉండాలి. వడ్డీరేట్లు ప్రజలకు, వ్యాపారులకు, ఉద్యోగులకు అనువుగా ఉండాలి. వారు భరించేవిగా ఉండాలి. పన్నులు కూడా హేతుబద్ధంగా ఉండాలి. విపరీతంగా పన్నులు, వడ్డీలు వసూలు చేస్తే ప్రజలు భరించలేరని గుర్తించాలి. స్వయం ఉపాధి పొందే వారికి,చవువుకునే వారికి ఉపయుక్తంగా ఉండాలి. డబ్బు వినిమయం, వస్తు కొనుగోళ్లకు అవినాభావ సంబంధం ఉంది. డబ్బు మార్కెట్లో చలామణి అవుతూనే వస్తూత్పత్తి అన్నది ప్రజలకు చేరాలి. ప్రజల్లో కొనుగోలు శక్తి పెరిగేలా పరపతి విధానం ఉండాలి. అది ఇల్లు కావు, ఇతర పదార్థాలు కావచ్చు. అలాగే పెట్రో ధరలు, గ్యాస్ ధరలు కూడా ప్రజల కొనుగోలు శక్తికి మించి ఉండరాదు. ఇవి వస్తువుల ధరలు కూడా నియంత్రిస్తుంటాయి. వీటి ధరల ఆధారంగానే మార్కెట్లో వస్తువుల ధరలు పెరుగుతాయి. ఇవి బ్యాలెన్స్ చేయడం అన్నది ప్రభుత్వం నడిపిస్తున్న వారికి అవసరం. అదేపనిగా ఉచిత పథకాల కారణంగా సమాజంలో పనిచేసే వారు తగ్గిపోతున్నారు. తినికూర్చునే వారు పెరుగు తున్నారు. దీంతో వస్తూత్పత్తి కూడా తగ్గుతుంది. ఇది కూడా గమననించాల్సి ఉంది. ఇకపోతే ధర పెరిగినంత మాత్రాన పెట్రోలు, డీజెల్, గ్యాస్ వినియోగాన్ని తగ్గించ లేము. కనుక వాటికోసం మనం వెచ్చించే మొత్తం పెరిగింది. ఐతే కార్మికుల, ఉద్యోగుల వేతనాలు మొత్తం మాత్రం పెరగడంలేదు. దీంతో మనం ఇతర వస్తువుల వినియోగాన్ని తగ్గించివేస్తున్నాం. ఇతర సరుకుల వినియోగం ఎప్పుడైతే తగ్గిందో, ఆ మేరకు ఆయా రంగాలలో మాంద్యం ఏర్పడుతుంది. దీనిని నివారించడానికి ప్రభుత్వం పూనుకోవాలి. కాని అలా జరగడం లేదు. పెట్రో ఉత్పత్తుల ధరలు పెరిగి నప్పుడల్లా వాటిమీద వసూలు చేసే పన్నుల మొత్తం కూడా పెరుగుతోంది. ప్రస్తుత సంక్షోభాన్ని నివారించాలంటే ప్రజల కొనుగోలుశక్తిని పెంచే మార్గాలు అన్వేషించాలి. ఉపాధికల్పన మార్గాలను అన్వేషించాలి. కనీసం పెట్రో ఉత్పత్తుల మీద పన్నులను పెంచడం తగ్గిస్తే ప్రజల కొనుగోలుశక్తి పెరుగుతుంది. అప్పుడే ఆర్థికంగా నిలదొక్కుకోగలరు. అంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పెట్రో ధరల పెరుగుదల వలన అదనపు ఆదాయం సమకూరుతోంది. ఆవిధంగా వచ్చిన అదనపు ఆదాయాన్ని ఉపాధి కల్పన వంటి రంగాలకు ఖర్చు చేయడం బదులు, కార్పొరేట్లకు మరిన్ని రాయితీల్విడానికో, వారి బకాయిలను మాఫీ చేయడానికో వినియోగిస్తోంది. అలాగే మరిన్ని ఉచిత పథకాలకు వెచ్చిస్తున్నారు. వాస్తవానికి మన దేశంలో పెట్రోలు ధరలో 45.5 శాతం, డీజిల్ ధరలో 39.8 శాతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పన్నులకే పోతుంది. పన్ను రూపంలో వసూలు చేసేదానిలో కేంద్రం రాష్ట్రాలతొ భాగం పంచుకోవాలి. అందుచేత మోడీ ప్రభుత్వం నేరుగా పన్ను రూపంలో కాకుండా స్పెషల్ డ్యూటీ, రోడ్ సెస్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సెస్ వంటి పేర్లతో వసూలు చేస్తోంది. తరచూ ఆర్థిక మాంద్యం ఏర్పడడం వల్ల సరుకుల వినిమయం తగ్గిపోతుంది. అదే విధంగా ద్రవ్యోల్బణం పెరుగుతూ వుంటుంది. మన రూపాయి విలువ పడిపోయినా, సరుకుల ధరలు పెరిగినా అది ద్రవ్యోల్బణానికి దారితీస్తుంది. దేశంలో ప్రస్తుతం నిరుద్యోగం 8 శాతం దాటింది. వీటికి తోడు మన దేశ వార్షిక జిడిపి వృద్ధి రేటు ముందు అంచనా వేసినట్టుగా ఉండడం లేదని తాజా అంచనాలు వెల్లడిస్తున్నాయి. ట్రంప్ విధానాలు, పాలస్తీనా,ఉక్రెయిన్ యుద్ధం ఆర్థిక వ్యవస్థమీద ప్రభావం చూపనున్నాయని అంటున్నారు. వృద్ధిరేటు తక్కువగా ఉండడం, ద్రవ్యోల్బణం అధికంగా ఉండడం, నిరుద్యోగం తీవ్రంగా ఉండడం నేటి ఆర్థి దుస్థితికి తాజా ఉదాహరణాలు. ద్రవ్యోల్బణం కారణంగా నిత్యావసర వస్తువుల ధరలు బాగా పెరిగాయి. ఐతే మార్కెట్లమీద గుత్తాధిపత్యం కలిగివున్న బడా కార్పొరేట్లు ఆ పెరిగిన ధరలను వినియోగదారుల మీదకు నెట్టివేస్తున్నారు. ఇకపోతే పెట్రో ఉత్పత్తుల ధరలు పెరగడం వలన దాని ప్రభావం రవాణా రంగం మీద పడుతుంది. దాని కారణంగా ఇతర సరుకుల ధరలు కూడా పెరుగుతాయి. ఇవన్నీ కలిసి ద్రవ్యోల్బణం పెరుగుతుంది. దీని పర్యవసానంగా శ్రామిక ప్రజల కొనుగోలుశక్తి తగ్గిపోతుంది. దానివలన సరుకుల వినియోగం తగ్గిపోతుంది. మార్కెట్ లోని సరుకులు చెల్లుబాటు కావు. అందువలన ఆర్థిక మాంద్యం ఏర్పడుతుంది. ఇకపోతే మనదగ్గర పంటలు బాగానే పండుతున్నాయి. మిర్చి, పప్పు ధాన్యాలు విపరీతంగా పండుతున్నాయి. వరి లెక్కకు మించి పండిస్తున్నారు. అయితే ఈ ధరలు ప్రజలకు చేరడం లేదు. తాజాగా ఆక్వా రైతులు ట్రంప్ దెబ్బకు విలవిల్లాడుతున్నారు. చికెన్, మటన్ ధరలు విపరీతంగా పెరుగుతున్నా ఆక్వా సామాన్యులకు అందుబాటు లోకి లేదు. దానిని ప్రజల చెంతకు తీసుకుని వెళ్లాల్సి ఉంది. ప్రజలకు మనదేశంలో లభిస్తున్న ఆహార ఉత్పత్తులు సరసమైన ధరలకు చేరాలి. ప్రధానంగా రొయ్యలను ఇంటింటికీ చేరుకునేలా చేయాలి. 140 కోట్ల జనాభా ఉన్న మనదేశంలో మాంసాహారులు కూడా ఎక్కువే. అమెరికా సుంకాలకు భయపడి కూర్చోకుండా ఆక్వాను ప్రజలకు అందించేలా ప్రణాళికలు చేయాలి. ఇకపోతే ట్రంపం సుంకాలను విమర్శిస్తున్న మనం ..మనవద్ద మోడీ సుంకాలను పట్టించుకోవడం లేదు. దేశం ఆర్థికంగా నిలదొక్కుకుని ప్రజల జీవన ప్రమాణాలు పెరగాలంటే జిఎస్టీ వడ్డింపులు భారీగా తగ్గాలి. ఉచిత పథకాలను నిర్దాక్షిణ్యంగా పక్కన పెట్టాలి. తాయిలాలను పక్కన పెట్టాలి. కిలో రూపాయికే బియ్యం పథకానికి పాతరేయాలి. వడ్డీరేట్లు మరింతగా తగ్గాలి. విద్యార్థులు తీసుకునే విద్యారుణాలపై వడ్డీ నామమాత్రంగా ఉండేలా చూడాలి. ఇలా ఆలోచన చేసినప్పుడే, ప్రజల్లో కొనుగోలు శక్తి పెరుగుతుంది. సంపాదించింది తిండికి కూడా సరిపోకపోతే దాని ప్రభావం దేశ ఆర్థిక వ్యవస్థపై పడుతుందని పాలకులు, వారికి సలహాలు ఇస్తున్న మేధావులు గుర్తించాలి.

మొదటి పేజీ తరువాయి

# తెలంగాణ కులగణన

**అహ్మదాబాద్,ఏప్రిల్9(తెలంగాణ వీణ):** కులగణన ద్వారా తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందని, దేశమంతా కలుగణన జరగాలన్నదే కాంగ్రెస్ లక్ష్యమని కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ అన్నారు. ఆయా వర్గాలకు వారి హక్కులు లభించాలంటే ఎవరు ఎంతమంది ఉన్నారన్న లెక్క తేలాల్సి ఉందన్నారు. ఏం సంస్థలలో దళితులు, ఆదివాసీలు, ఇతర వెనకబడిన వర్గాలకు వారి వాటా దక్కడం లేదన్నారు. ఆదానీ, అంబానీ కంపెనీల ఉద్యోగుల జాబితా తీస్తే కూడా ఇది తెలుస్తుందన్నారు. ఇకపోతే రాజ్యాంగమే కాంగ్రెస్ ఆత్మ అని, దానిని పరిరక్షించుకునేందుకు మనమంతా కలసి పోరాడాలని అన్నారు. బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ మత స్వేచ్ఛ మీద దాడి చేస్తున్నాయని రాహుల్ గాంధీ అన్నారు. అహ్మదాబాద్‌లో జరిగిన 84వ కాంగ్రెస్ సమావేశంలో రాహుల్ గాంధీ ప్రసంగించారు. మోడీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. రాజ్యాంగం, మన ఐడియాలజీ అని, దానిని మనమే కాపాడుకోవాలన్నారు. కాంగ్రెస్ ఐడియాలజీ రాజ్యాంగమని.. అందుకే బీజేపీ ధ్వంసం చేస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ కార్యకర్తలు మన రాజ్యాంగాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. ఇది తన బాధ్యత అన్నారు. బీజేపీ తమ వ్యవస్థ మీద దాడి చేస్తుందని రాహుల్ గాంధీ అన్నారు. తెలంగాణాలో కులగణ అంశంపై స్పందించారు. కులగణనపై మంచి స్పందన వచ్చిందన్నారు. మైనార్టీలు, ఆదివాసులు, గిరిజనుల కోసం కాంగ్రెస్ పని చేస్తుందన్నారు. జాతీయ జన గణన చేసే వరకు పోరాటం చేస్తామన్నారు. తెలంగాణలో కుల గణనపై రేవంత్ రెడ్డి నాకు వివరించారు. తెలంగాణలో ఓసీలు, బీసీలు మైనార్టీలు ఎంత అనేది తేలింది. తెలంగాణ లో విప్లవాత్మక నిర్ణయం తీసుకున్నాం. దేశానికే ఆదర్శంగా నిలిచాం. రాష్ట్రంలో ఓబీసీలు, దళితులు, ఆదివాసులకు సరైన ప్రాతినిధ్యం లేదని స్పష్టమైంది. బీసీల రిజర్వేషన్లు పెంచుతూ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి బిల్లు కేంద్రానికి పంపారు. రేవంత్‌రెడ్డి పంపిన బిల్లుపై కేంద్రం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. తెలంగాణలో కులగణనను విజయవంతంగా నిర్వహించారు. కులగణన ఆధారంగా రిజర్వేషన్లు పంచేందుకు ప్రయత్నం చేస్తున్నాం. కులగణన వల్ల దేశంలో బీసీల సంఖ్య ఎంతో తెలుస్తుంది. నేను అనుకున్న పనులు పూర్తి చేశాక ప్రజలు మరిచిపోయినా నాకు అభ్యంతరం లేదు. ప్రభుత్వరంగ సంస్థలను ప్రధాని మోదీ ఒక్కొక్కటిగా విక్రయిస్తున్నారు. ఇద్దరు వ్యాపారవేత్తలకే వాటిని అప్పగిస్తున్నారు. ఎయిర్‌పోర్టులు, గనులు, సిమెంట్, స్టీల్ సహా కీలక పరిశ్రమలన్నీ ఓ పారిశ్రామికవేత్తకే కట్టబెడుతున్నారు. మహారాష్ట్ర ఎన్నికల్లో భాజపా అక్రమాల ద్వారా గెలిచింది. అక్కడ ఓటరు జాబితా కోరితే ఇంతవరకు ఇవ్వలేదన్నారు. ఆర్‌ఎస్‌ఎస్, భాజపా రోజూ రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూనే ఉన్నాయి. దేశంలో కులగణన చేపట్టాలని ప్రధాని మోదీని కోరాం. దీనికి ప్రధాని సహా ఆర్‌ఎస్‌ఎస్ తిరస్కరించింది. లౌకిక భావనకు ఆర్‌ఎస్‌ఎస్ వ్యతిరేకం అని రాహుల్ వ్యాఖ్యానించారు. ఇకపోతే మోడీకి అత్యంత సన్నిహితుడైన ట్రంప్ టారిఫ్‌లతో ఆర్థిక ఉత్పాతం దూసుకు వస్తోందని హెచ్చరించారు. బంగ్లా తాత్కాలిక సారథితో సమావేశంలోనూ మోడీ నోరు మెదపలేదని అన్నారు. ఎప్పుడూ తనగురించి గొప్ప చెప్పుకునే మోడీ తన దారేందో చెప్పరని, కానీ ఇందిరా ఓ సమయంలో తనది భారత్ దారని గర్వంగా చెప్పారని గుర్తు చేశారు. ఈ వేదికపై సోనియా, అంబికా సోనీ, ఖర్గే, కెసి వేణుగోపాలు, సిఎం రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

# ఆర్‌బిఐ...

**ముంబై,ఏప్రిల్9(తెలంగాణ వీణ):** విశ్లేషకుల అంచనాలను నిజం చేస్తూ కీలక వడ్డీ రేట్లను ఆర్‌బీఐ మళ్లీ సవరించింది. వరుసగా రెండోసారి రెపో రేటును 0.25 శాతం మేర తగ్గించింది. ఈ మేరకు ద్రవ్య పరపతి విధాన కమిటీ నిర్ణయాలను ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా బుధవారం వెల్లడించారు. దీంతో రెపో రేటు 6.25 శాతం నుంచి 6 శాతానికి దిగొచ్చింది. ఈ ఏడాది ఫిబ్రవరిలోనూ కీలక వడ్డీరేట్లను కేంద్ర బ్యాంకు 25 బేసిస్ పాయింట్లు- తగ్గించిన సంగతి తెలిసిందే. ద్రవ్య పరపతి విధాన సమీక్ష నిర్ణయాలను ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా వెల్లడించారు. రెపో రేటుపై 25 బేసిస్ పాయింట్లు- తగ్గించినట్లు- ఆయన వెల్లడించారు. దీంతో గృహరుణాలపై వడ్డీ రేట్లు తగ్గే అవకాశాలు ఉన్నాయి. రెపోరేటును 6.25 శాతం నుంచి 6 శాతానికి తగ్గించినట్లు ఆర్బీఐ గవర్నర్ తెలిపారు. రెపో రేటు- తగ్గించడం వల్ల .. బ్యాంకులపై రుణభారం తగ్గనున్నది. దీని వల్ల బ్యాంకులు కూడా కస్టమర్లకు తక్కువ రేటుకే వడ్డీ ఇచ్చే అవకాశాలు ఉంటాయి. ఫలితంగా రుణాలపై ఈఎంఐలు తగ్గే ఛాన్సు ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. రెపో రేటను 6 శాతానికి తగ్గించాలని ద్రవ్య పరపతి విధాన కమిటీ ఏకగ్రీవంగా నిర్ణయించినట్లు- ఆర్బీఐ గవర్నర్ మల్హోత్రా తెలిపారు. తగ్గింపు నిర్ణయానికి మానిటరీ పాలసీ కమిటీ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపినట్లు ఆర్‌బీఐ గవర్నర్ వెల్లడించారు. ఈ సందర్భంగా స్థిర విధానం నుంచి సర్దుబాటు వైఖరికి మరాలని కమిటీ నిర్ణయించినట్లు తెలిపారు. వడ్డీరేటు తగ్గింపుతో గృహ, వాహన, ఇతర రుణాల వడ్డీరేట్లు తగ్గే అవకాశం ఉంది. ప్రస్తుతం నెలకొన్న ఆర్థిక అనిశ్చితులు పెట్టుబడులు, వినిమయంపై ప్రతికూల ప్రభావం చూపించ నున్నాయి. ఫలితంగా వృద్ధి రేటు నెమ్మదించొచ్చని కూడా గవర్నర్ అభిప్రాయపడ్డారు. అధిక సుంకాలతో ఎగుమతులపై తీవ్ర ప్రభావం పడనుంది. తయారీ రంగం పునరుద్ధరిస్తున్న సంకేతాలు కన్పిస్తున్నాయి. 2025-26 ఆర్థిక సంవత్సరంలో వృద్ధి రేటు- 6.5శాతంగా నమోదయ్యే అవకాశాలున్నాయి. మణప్పురం షేర్లు 3 శాతం, చోళమండలం షేర్లు 4.7 శాతం మేర పడ్డాయి. ముత్తూట్ ఫైనాన్స్ జారీ చేసే రుణాల్లో 98 శాతం వరకు బంగారం తాకట్టుగా పెట్టుకుని ఇచ్చేవే అధికం కావడంతో ఆ కంపెనీ షేర్లు ఎక్కువగా ప్రభావితం అయ్యాయి. మణప్పురం 50 శాతం, ఐఐఎఫ్‌ఎల్ 21 శాతం చొప్పున మొత్తం రుణాల్లో వాటాను కలిగిఉన్నాయి. రుణాల జారీ విషయంలో ఆర్థిక సంస్థలేవీ ఒకేతరహా విధానాలు పాటించడం లేదని ఆర్‌బీఐ గుర్తించింది. బంగారం తాకట్టు రుణాల జారీ నుంచి ఆ నగదు వినియోగం, వేలం వరకు ఇలా ప్రతి దానికీ విధివిధానాలను ఖరారు చేసే అవకాశం ఉంది.

# ఏదో ఒకరోజు మోడీ దేశాన్ని అమ్మేస్తారు

మొదటి పేజీ తరువాయి

**న్యూఢిల్లీ,ఏప్రిల్9(తెలంగాణ వీణ):** ప్రధాని మోడీ ఏదో ఒకరోజు దేశాన్ని అమ్మేస్తారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్ర విమర్శలు చేశారు. మోడీ స్వరాష్ట్రమైన గుజరాత్ అహ్మదాబాద్‌లో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ- (ఏఐసిసి) సమావేశాలు జరుగుతున్నాయి. అహ్మదాబాద్‌లో జరుగుతున్న ఈ సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ.. 'దేశ ఆర్థిక వ్యవస్థలో గుత్తాధితప్యం నెలకొల్పబడుతోంది. ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు వ్యక్తులకు అప్పగిస్తున్నారు. ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్ దెబ్బతింది. వారు బలహీన వర్గాల వారికి ఉద్యోగాలు ఇవ్వడం లేదు. వారు ప్రభుత్వరంగాన్ని ఒక్కొక్కటిగా అమ్మేస్తూ.. తమ స్నేహితులకు సహాయం చేస్తున్నారు. ఇదే కొనసాగితే.. మోడీ ఏదో ఒకరోజు ఈ దేశాన్ని అమ్మేస్తారు. పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ నిర్మించిన ప్రభుత్వ రంగ కర్మాగారాలను నాశనం చేస్తున్నారు. మీరు, నేను దేశం కోసం ఏం చేస్తున్నాం? భవిష్యత్ తరాలకు మనం ఏమి ఈ విషయంపై మేము చర్చించాలని పట్టుబట్టాము. కానీ వారు చర్చకు అనుమతించలేదు. ముఖ్యమైన ప్రజా సమస్యలను చర్చించడానికి బదులుగా.. ప్రభుత్వం పార్లమెంటు-లో మత విభజన గురించి చర్చించింది. దీనికోసం తెల్లవారుజామున 3-4 గంటల వరకు చర్చలు నిర్వహించింది. మణిపూర్ వంటి అంశాలపై ఉదయం 4.40 గంటలకు ప్రారంభమైంది. ఆరోజు మణిపూర్ అంశంపై మేము తరువాతరోజు మాట్లాడతామని అమిత్‌షాకు చెప్పాము. దీంతో ఈ విషయంపై మమ్మల్ని చర్చకే అనుమతించలేదు. ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు ఆ నేతలు ఇలాంటివి చేస్తున్నారు అని ఖర్గే విమర్శించారు. ఈ ప్రభుత్వానికి యువతకు ఉద్యోగాలు ఇచ్చే ఉద్దేశం లేదు. దేశంలో అన్నింటా ప్రభుత్వ ఆధిపత్యమే కొనసాగుతున్నదని, కేంద్ర ఎన్నికల సంఘం కూడా ప్రభుత్వ నియంత్రణలోనే ఉన్నదని, అందుకే ఎన్నికల్లో అవకతవకలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు.

మొదటి పేజీ తరువాయి

# అటకెక్కించారు

పటాన్‌చెరు నియోజకవర్గ ఇంచార్జి ఆదర్శ్ రెడ్డి పాదయాత్ర అనంతరం బుధవారం సిద్ధి వినాయక దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమానికి మాజీ మంత్రి హరీష్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఈ రోజు రాష్ట్రమంతా కూడా కేసీఆర్ వైపు చూస్తున్నది. ఏడాది పాలనలో ప్రజలకు పాలేవో,నీళ్ళేవో అర్థం అయిపోయింది. నో ఎల్‌ఆర్‌ఎస్ అని అన్నారు కానీ ఇప్పుడు ఎల్‌ఆర్‌ఎస్ ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. మేము వస్తే ఫార్మాసిటీ భూములన్ని రైతులకు వాపసిస్తామని అన్నారు. ఇప్పుడేమో 16 వేల ఎకరాలు ఫార్మా సిటీ కోసం స్వీకరిస్తామని ప్రకటించారని హరీశ్‌రావు గుర్తు చేశారు. కేసీఆర్‌ది సాగు భాష అయితే రేవంత్ రెడ్డిది చావు భాష. కేసీఆర్ ఎప్పుడు మాట్లాడిన మిషన్ కాకతీయ కింద చెరువులు బాగు చేయాలి అనేది. ప్రాజెక్టుల నిర్మాణం చేసి రైతులకు నీళ్లు అందించాలని చెప్పేది. రేవంత్ రెడ్డి మాట్లాడితే పేగులు మెడలో వేసుకుంటా, తొక్కుతా చంపుతా తొడలదర కొడతా ఇలాంటి భాష రేవంత్ రెడ్డిది. ఢిల్లీలో కూడా రేవంత్ రెడ్డి పని అయిపోయింది. ఢిల్లీలో బిసి సభకు రాహుల్ గాంధీని తీసుకొని వస్తా పార్లమెంట్‌లో బిల్లు ఆమోదింపజేస్తానని అన్నాడు. వీళ్ళ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ ఢిల్లీలో ఉండి కూడా ధర్నాకు రాలేదు. రాహుల్ గాంధీ, సోనియాగాంధీ మరుసటి రోజు రేవంత్ రెడ్డి లేకుండా పిసిసి అధ్యక్షులతో ఉపముఖ్యమంత్రితో ఫోటోలు దిగారని హరీశ్‌రావు గుర్తు చేశారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మొన్న ఒక స్టేట్‌మెంట్ ఇచ్చాడు. హెచ్‌సీయూ విద్యార్థుల మీద పెట్టిన కేసులు ఎత్తేస్తున్నామని ప్రకటించారు. ఈ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి ఆదేశించిందట ఉపముఖ్యమంత్రి కేసులు ఉపసంహరించుకుంటారంట.హెచ్‌సీయూ విద్యార్థులపై అక్రమంగా కేసులు పెట్టారని విడుదల చేసినట్టే కదా..? అక్రమ కేసులో పెట్టినందుకు రాష్ట్ర హోం మంత్రిగా ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి హెచ్‌సీయూ విద్యార్థులకు క్షమాపణ చెప్పాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. కేసీఆర్ ఈ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రభాగాన నిలబెడితే.. ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణను పడగొట్టిండు అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. రాష్ట్ర జీఎస్టీ ఆదాయం పూర్తిగా తగ్గిపోయింది. కేసీఆర్ ఉన్నప్పుడు ప్రతి సంవత్సరం 12 శాతం జీఎస్టీ వృద్ధిరేటు ఉండేది. దేశ జీఎస్టీ కంటే సగానికి తెలంగాణ జిఎస్టి వృద్ధిరేటు- పడిపోయింది. దేశం 10 శాతం జీఎస్టీ వృద్ధిరేటు సాధిస్తే తెలంగాణ కేవలం 5 శాతం మాత్రమే వృద్ధిరేటు- సాధించింది. కేసీఆర్ ఉన్నప్పుడు దేశ జిఎస్టి వృద్ధి రేటు కంటే ఎప్పుడూ ఎక్కువగానే ఉన్నాం తప్ప తక్కువగా లేం అని హరీశ్‌రావు గుర్తు చేశారు. కేసీఆర్ చెట్లు- పెడితే రేవంత్ రెడ్డి వాటిని నరుకుతున్నాడు. మొన్న అగ్రికల్చర్ యూనివర్సిటీలో 100 ఎకరాల భూమి తీసుకొని అక్కడ చెట్లని నరికేసిండు. నిన్న హెచ్‌సీయు భూముల్లో 400 ఎకరాల అడవుల్లోనూ నరికి మూగజీవుల పాపం కట్టుకున్నాడు. హైడ్రా పేరుతో పేదల ఇండ్లను కూలగొట్టాడు రేవంత్ రెడ్డి. ఒక చిన్న పిల్ల వాళ్ళ నాన్న కొనిచ్చిన వాటర్ బాటిల్ తీసుకొని వస్తాను అన్నా వినకుండా ఇల్లును కూలగొట్టారు అని హరీశ్‌రావు పేర్కొన్నారు. జీవో 58,59 కింద ఇదే పటాన్‌చెరు నియోజకవర్గంలో వేల మంది పేదలకు పట్టాలు పంపిణీ చేశాం. ఈరోజు రేవంత్ రెడ్డి వచ్చాక 58, 59 జీవో బంద్ పెట్టిండు. పైసలు కట్టినోళ్లకు కూడా పట్టాలు ఇవ్వడం లేదు. రైతుబంధు ఎగ్గొట్టిండు. రుణమాఫీ కూడా కాలేదు, రైతుబంధు రాలే, 4000 పెన్షన్ రాలే, అక్కచెల్లెళ్లకు మహాలక్ష్మి పెన్షన్ రాలే. కేసీఆర్ ఎన్నికల హామీ ఇవ్వకపోయినా 13 లక్షల పేదింటి ఆడపిల్లల కుటుంబాలకు కళ్యాణ లక్ష్మి చెక్కులు అందించారు. ఇప్పుడు పెళ్లయి పిల్లలు పుట్టినా కల్యాణ లక్ష్మి చెక్కు లేదు తులం బంగారం పూసే లేదు అని హరీశ్‌రావు విమర్శించారు.

# దేశానికి మోక్షం

మొదటి పేజీ తరువాయి

**అహ్మదాబాద్,ఏప్రిల్9(తెలంగాణ వీణ):** ప్రధాని మోదీ మతాల మధ్య చిచ్చు పెట్టి దేశాన్ని విభజించాలని చూస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఘాటు విమర్శలు చేశారు. మోడీని తప్పిస్తే తప్ప దేశానికి విముక్తి లేదని అన్నారు. గాంధీ సిద్ధాంతాలకు వ్యతిరేకంగా పనిచేస్తూ గాడ్సే సిద్ధాంతాన్ని ప్రోత్సహిస్తున్నారని రేవంత్ విమర్శించారు. దేశ యువత ఏకం కావాల్సిన సమయమొచ్చిందన్నారు. యువతకు గాంధీ బాటలో నడుస్తూ.. మోదీ, గాడ్సేలను ఓడించాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ అంటే ప్రధాని మోదీకి భయం..మోదీ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతాడనే లోక్‌సభలో రాహుల్ గాంధీకి మైక్ ఇవ్వలేదని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలిస్తామని అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వంలో మోదీకి, అమిత్ షాకు ఉద్యోగాలు వచ్చాయి తప్ప.. నిరుద్యోగ యువతకు ఒక్క ఉద్యోగం కూడా రాలేదని రేవంత్ రెడ్డి విమర్శించారు. నెహ్రూ నేతృత్వంలో పటేల్ నిజాం నుంచి తెలంగాణకు విముక్తి కలిగించారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది సోనియాగాంధీ.. దేశాన్ని విభజించడమే మోదీ లక్ష్యం అందుకే తెలంగాణలో బీజేపీని, మోదీని అడుగు పెట్టనివ్వం అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ గాంధీ సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్తుంది.దేశ యువత ఏకమై మోదీకి వ్యతిరేకంగా పోరాటం చేయాల్సిన -టైం వచ్చిందన్నారు సీఎం రేవంత్ రెడ్డి. దేశంలో కుల గణన చేపట్టిన తొలి రాష్ట్రం తెలంగాణే అని గర్వంగా తెలిపారు. రాష్ట్రంలోని కుల గణనను తాము విజయవంతంగా పూర్తి చేశామని, అదే తరహాలో దేశవ్యాప్తంగా కూడా జనాభా గణనతో పాటు కుల గణన జరగాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ ప్రకారం 21 వేల కోట్ల వ్యవసాయ రుణాలను మాఫీ చేశామని వెల్లడించారు. రైతులపై భారం తగ్గించేందుకు ప్రభుత్వం చేపట్టిన ఈ నిర్ణయం ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీపాలనలో దేశానికి అభివృద్ధి కన్నా మోసం ఎక్కువగా జరిగిందని ఆరోపించారు. రాహుల్ గాంధీతో కలిసి గాంధీ పరివారమంతా పనిచేయాలని రేవంత్ పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యం, సమానత్వం, నైతికత కోసం పోరాడే నాయకుడిగా రాహుల్ గాంధీని ఆదరించాలని కోరారు. కాగా మోడీ పరివారాన్ని గాడ్సే పరివారంగా అభివర్ణించి తీవ్ర విమర్శలు చేశారు. బ్రిటిష్ వాళ్లు ఎలా దేశ సంపదను లూటీ చేశారో, అదే బాటలో బీజేపీ నాయకులు కూడా నడుస్తున్నారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. దేశ ప్రజల ఆస్తులు ప్రైవేటు కార్పొరేట్‌లకు అప్పగిస్తున్నారని విమర్శించారు. వచ్చే రోజుల్లో దేశం మీద విపరీతంగా పెరుగుతున్న బీజేపీ చెరను తొలగించాలన్న బాధ్యత ప్రతి కార్యకర్త తీసుకోవాలని రేవంత్ పిలుపునిచ్చారు. తెలంగాణలో బీజేపీ అడుగుపెట్టనివ్వకపోవడం తమ గెలుపు సూచిక అని పేర్కొన్నారు.

తెలంగాణ వీణ
తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
8328209811

# జై బాపు, జై భీమ్, జై సంవిధాన్







**తెలంగాణ వీణ, మేడ్చల్ జిల్లా 9 :**

ఏఐసిసి, టిపీసీసీ ఆదేశాల మేరకు మూడు చింతలపల్లి మండలం కేశవరం గ్రామంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్ ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జీ తోటకూర వజ్రేష్ యాదవ్ పలువురు కాంగ్రెస్ నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంపై వివరించారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ ఈ దేశానికి స్వాతంత్రం తెచ్చి, నవ భారతాన్ని నిర్మించి, దేశాన్నిఅన్ని రంగాలలో అభివృద్ధి చేసి దేశాభివృద్ధి కీలక పాత్ర పోశించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీ ది అన్నారు. ఈ రోజు కేంద్రలో అధికారం లో ఉన్న బీజేపీ కాంగ్రెస్ పార్టీ ఐడియాలనిజీని, చరిత్రను వక్రీకరించే ప్రయత్నం చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆనాడు భారత దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ ప్రభుత్వంలో న్యాయ శాఖ మంత్రి ఉన్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ దేశంలోని అణగారిన వర్గాల సంక్షేమం కొరకు, బడుగు బలహీన వర్గాల ఔన్నతి కొరకు దేశం ప్రజలంత సమానమేనని భావించి, భారత రాజ్యాంగాన్ని రచించారరని గుర్తు చేశారు. కానీ నేడు బీజేపీ ఆర్ఎస్ఎస్, పవిత్ర మైన భారత రాజ్యాంగాన్ని విస్మరిస్తూ అవహేళన చేస్తుందని, మనుధర్మ శాస్త్రం, సనాతన ధర్మం పేరుతొ బీజేపీ కులమతాల మధ్య,ప్రజల మధ్య, ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టి దేశంలో కల్లోలం సృష్టించే ప్రయత్నం చేస్తూన్నదని అలాంటి వాటి నుండి దేశ ప్రజల కొరకు కాంగ్రెస్ పార్టీ పోరాడుతున్నదన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా రీజినల్ ట్రాన్స్ పోర్ట్ అథారిటీ మెంబర్ జైపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు గొనె మహేందర్ రెడ్డి, మూడు చింతలపల్లి మండల మాజీ వైస్ ఎంపీపీ మంద శ్రీనివాస్ రెడ్డి, శామీర్ పేట్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు యాష్కి శంకర్ గౌడ్, గుండ్ల పోచంపల్లి మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు సాయిపేట్ శ్రీనివాస్, దమ్మాయిగూడ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు ముప్పా రామ రావు, మూడు చింతలపల్లి మున్సిపల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బండి జగన్నాథం, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.


# యువత స్వయం ఉపాధి దిశగా ముందుకు రావాలి

## : ఎంపి ఈటెల రాజేందర్

**తెలంగాణ వీణ, మేడ్చల్ జిల్లా 9 :**

యువత స్వయం ఉపాధి దిశగా ముందుకు వచ్చి ఉపాధి అవకాశాలను పెంచి ఆర్థికంగా పురోగతిని సాధించాలని మల్కాజిగిరి ఎంపి ఈటెల రాజేందర్ అన్నారు. శామీర్ పేట్ మండలం అలియాబాద్ లో తుమ్మ రాకేష్ మహేష్ లు నూతనంగా ఏర్పాటుచేసిన గిఫ్ట్ షాప్ బుధవారం ప్రారంభించారు. యువత ఆర్థిక పురోగతి దిశగా స్వయం ఉపాధి వైపు ముందుకు సాగాలన్నారు. యువతను అన్ని రంగాల్లో ప్రోత్సహించేందుకు ముందుండి పనిచేస్తానని భరోసా ఇచ్చారు. బిజే పి జిల్లా అధ్యక్షులు విక్రమ్ రెడ్డి, బుద్ది శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు హృదయకుమార్, ఎంపీపీ ల ఫొరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్, చిటుకుల సత్యం, అల్లం శ్రీనివాస్ ముదిరాజ్, ప్రభాకర్ రెడ్డి, రాంరెడ్డి, బ్రహ్మానంద రెడ్డి, జగదీష్ గౌడ్, చిట్టి బాబు, మల్లేష్ యాదవ్, వెంకటేష్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.





# కేంద్ర బీజేపీ ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధరను వెంటనే ఉపసంహరించుకోవాలి.

## సిపిఎంకుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్







**తెలంగాణ వీణ షాపూర్ నగర్:**

కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ బండపై రూ. 50ని వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్,మండల కమిటీ సభ్యులు, కామ్రేడ్ బి సత్యం కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈరోజు షాపూర్ రైతుబజార్ నుండి శుభం హొటల్ వరకు నిరసన ర్యాలీ అనంతరం షాపూర్ ప్రధాన రోడ్ పై నిరసన వ్యక్తం చేస్తూ రాస్తారోకో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ ధర రూ: 50కి పెంచడం మూలంగా గ్యాస్ ధర రూ:876 నుండి రూ: 905 పెరగడం మూలంగా పేద, మధ్యతరగతి ప్రజలపై తీరని భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 11 సంవత్సరాల కాలం నుండి పెట్రోల్, డీజిల్ ధరలతో పాటు గ్యాస్ ధరను ఇష్టానుసారం పెంచడం వల్ల ప్రజలపై మోయలేని భారం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే అనేక నిత్యవసర వస్తువులు ధరలు పెరిగి పెరిగిన ధరలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలపై ములిగే నక్కపై తాటి పండు పడ్డ చందంగా ధరల మీద ధరలు పెరిగి తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలపై గ్యాస్ బండ భారం మోపటం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. అంతర్జాతీయ వ్యాప్తంగా ఆయిల్ ధరలు తగ్గుముఖం పట్టినప్పటికీ దానికి అనుగుణంగా పెట్రోల్,డీజిల్, గ్యాస్ ధరలను తగ్గించాల్సిన మోడీ ప్రభుత్వం ఆయిల్ కంపెనీల లాభాల కోసం ప్రజలపై భారాలు మోపుతున్నారని ఆరోపించారు. పెంచిన గ్యాస్ ధరలను తగ్గించేంతవరకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు ఈ దేవదానం డి కరుణాకర్, రావుల స్వాతి , %ంఎ% కలీల్, జి వెంకన్న, భాష దుర్గనాయక్, యాదవరెడ్డి, నర్సింహులు, గోపి, సాదులు , తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల గురించి లబ్ధిదారుల ఆందోళన

## తాసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడించిన లబ్ధిదారులు

**తెలంగాణ వీణ,చేగుంట**

చేగుంట మండలం లోని తహసీల్దార్ కార్యాలయం లో టిఆర్ఎస్ ప్రభుత్వం లో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులు ఆందోళన చేపట్టారు,గత ప్రభుత్వం 108 ఇండ్లు నిర్మించినది అని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుల జాబితాలో పేర్లు వచ్చినప్పటికి వారికి ఇంకా అధికారికంగా ఇండ్లు ఇవ్వడం లేదు అని. అలాగే వారికి కేటాయించిన డబుల్ బెడ్ రూమ్ ఇంట్లో వారు అనధికారికంగా ఉంటే రెవెన్యూ సిబ్బంది మీకు పర్మిషన్ లేదంటూ వారిని బయటికి పంపించారని దీనితో చేసేదేమి లేక లబ్ధిదారులు అందరు తహసీల్దార్ కార్యాలయానికి కి వచ్చి ఆందోళన చేపట్టారు. బాధితులు మాట్లాడుతూ మాకు కేటాయించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను తక్షణమే మాకు ఇవ్వాలని లేని యెడల మాకు చావే శరణ్యమని అన్నారు. ఇప్పుడు ఇలా ఇంటికి తాళం వేసి మమ్మల్ని బయటికి పంపిస్తే మేము ఎక్కడ తల దాచుకునేది మాకు ఎలాంటి స్వంత ఇండ్లు లేవు అని, మాకు జాబితాలో వచ్చిన పేర్ల ప్రకారం తక్షణమే మాకు ఇండ్లు ఇవ్వాలి అని డిమాండ్ చేశారు. ఈ విషయం లో తహసీల్దార్ శ్రీకాంత్ ని వివరణ కోరగా లబ్ధిదారుల గురించి గతంలో లిస్టు ఫైనల్ చేయగా కానీ దానిలో కొన్ని సమస్యలు ఉన్నాయని, దానిని ఇప్పటివరకు గుత్తాదారు ప్రభుత్వానికి కి అప్ప చెప్పలేదుఅని. గుత్తాదారు ప్రభుత్వనికి కి అప్పజెప్పిన తర్వాత ప్రభుత్వ నిర్ణయం ప్రకారం లబ్ధిదారులను మళ్ళీ ఎంపిక చేసి దాని ప్రకారం లబ్ధిదారులు అందరికీ ఇవ్వడం జరుగుతుంది. అప్పటివరకు ఎవరు కూడా అక్రమంగా అక్కడికి పోయి ఉండరాదు అని అన్నారు.




# సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి

**తెలంగాణ వీణ, చేగుంట**

చేగుంట మండలం రెడ్డిపల్లి గ్రామంలో %చీ=జు+గా% నిధుల ద్వారా మంజూరు అయిన 15 లక్షల రూపాయల సిసి రోడ్ల పనులను ప్రారంభించిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమంలో చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్,రెడ్డిపల్లి ఫ్యాక్స్ చైర్మన్ మేకల పరమేష్,ఉపాధ్యక్షులు శ్రీనివాస్,జనరల్ సెక్రెటరీ కొండి శ్రీనివాస్, మోజమిల్ ,ఎస్సీ సెల్ స్టాలిన్ నర్సింలు దుబ్బాక నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ ఉద్దీన్, ఉపాధ్యక్షులు బోల్ల ప్రశాంత్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ నాయక్, ఉపాధ్యక్షులు శ్రీకాంత్,కిసాన్ సెల్ చౌదరి శ్రీనివాస్, రాంపూర్ మాజీ సర్పంచ్ కాషాబోయిన భాస్కర్, సాయికుమార్ గౌడ్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు జూకంటి రాజా గౌడ్,కన్యారాం సతీష్,సంద్రుగు శ్రీకాంత్,అయిత పరంజ్యోతి,రెడ్డిపల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు నరసింహ చేన్నసేన, నాగరాజు,బలరాం,శ్రీనివాస్, నదిమ్, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు





# కాంగ్రెస్ పార్టీ గుర్రంబోడు రైతులకు ఇచ్చిన హామీని మరిచారు..

## గుర్రంబోడు తండా

## భూ పరిరక్షణ సమితి అధ్యక్షులు బాలాజీ పవర్

**తెలంగాణ వీణ, హైదరాబాద్....**

కాంగ్రెస్ పార్టీ గుర్రంబోడు రైతులకు ఇచ్చిన హామీని మరిచారనీ గుర్రంబోడు తండా భూ పరిరక్షణ సమితి అధ్యక్షులు, హైకోర్టు అడ్వకేట్ బాలాజీ పవర్ పేర్కొన్నారు. ఈ మేరకు ఓయూ ఆర్ట్స్ కాలేజ్ వద్ద ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి దాదాపు రెండు సంవత్సరాల గడుస్తున్న కానీ గుర్రంపోడు రైతులకు ఇచ్చిన హామీని మరిచారని ఆరోపించారు. హుజూర్ నగర్ ప్రాంతం మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిని ఆరుసార్లు ఎమ్మెల్యేగా చేసింది ఇక్కడి ప్రజలే అని గుర్తు చేశారు. అయినా కూడా ఇక్కడ ప్రజల బాగోగులు, సమస్యలను ఉత్తంకుమార్ రెడ్డి పట్టించుకోవడంలేదని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి హుజూర్నగర్ పర్యటనలో గుర్రంపోడు సమస్య పై కనీసం మాట్లాడకపోవడం విచారకరమన్నారు బీఆర్ఎస్ హయాంలో కనీసం కలెక్టర్ విచారణ చేసి ఇద్దరు ఎమ్మార్వోలను సస్పెండ్ చేశారని, అసెంబ్లీలో కేసీఆర్ గుర్రం బోర్డు సమస్య మీద మాట్లాడారు కానీ కాంగ్రెస్ కనీసం స్పందించకపోవడం గిరిజనులను అవమానించడమే అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం గుర్రంపోడు సమస్య పరిష్కరిస్తానని హామీని నెరవేర్చాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.




# యూపి సిఎం యోగితో కన్నప్ప బృందం భేటీ

## జూన్ 27న కన్నప్పనురిలీజ్ ప్రకటించిన మంచు

**లక్నో,ఏప్రిల్9(తెలంగాణ వీణ):**

మంచు విష్ణు తాను నటించిన కన్నప్ప కొత్త సినిమా రిలీజ్ డేట్ ను ప్రకటించారు. ఏప్రిల్ 25కు రావాల్సిన మూవీని వాయిదా వేసిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి కొత్త రిలీజ్ డేట్ పై సస్పెన్స్ నెలకొంది. తాజాగా యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ ను మంచు మోహన్ బాబు, విష్ణు, కొరియోగ్రాఫర్ ప్రభుదేవా వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఎం యోగికి శ్రీరాముడి ప్రతిమ బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా విష్ణు కన్నప్ప కొత్త రిలీజ్ డేట్ ను కూడా ప్రకటించారు. ఈ రిలీజ్ డేట్ పోస్టర్ ను సీఎం యోగి చేతుల మీదుగా ఆవిష్కరించారు. జూన్ 27న కన్నప్పను రిలీజ్ చేస్తున్నట్టు తెలిపారు. త్వరలోనే ప్రమోషన్లు పెంచుతామన్నారు. దీంతో ఈ విషయం ఇండస్ట్రీలో హాట్ టాపిక్ గా మారింది. ఓ వైపు మంచు మనోజ్ జల్ పల్లిలోని ఇంటి వద్ద ధర్నా చేస్తున్నాడు. తన వస్తువులు అన్నీ విష్ణు ఎత్తుకెళ్లాడు అంటూ కేసు కూడా పెట్టాడు. ప్రెస్ మీట్ పెట్టి విష్ణుపై చాలా ఆరోపణలు చేస్తున్నాడు. అటు- మనోజ్ అంత రచ్చ చేస్తున్న -టైమ్ లోనే.. ఇటు- విష్ణు కన్నప్ప రిలీజ్ డేట్ ను ప్రకటించారు. కన్నప్ప సినిమాలో పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ తో పాటు- అక్షయ్ కుమార్, కాజల్ నటించడంతో భారీ హైప్ క్రియేట్ అయింది. ఇందులో కన్నప్ప పాత్రలో విష్ణు నటించారు. ఇప్పటికే రిలీజ్ అయిన సాంగ్స్, టీ-జర్ ఆకట్టు-కున్నాయి. ఏప్రిల్ 25కే రావాల్సిన సినిమాను.. వీఎఫ్ ఎక్స్ పనుల వల్ల వాయిదా వేసినట్టు- విష్ణు తెలిపారు

# చంద్ర రాజేశ్వరరావు స్ఫూర్తితో ప్రజా సమస్యలపై పోరాటం చేయాలి

## వి.ఎస్. బోస్, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు

**తెలంగాణవీణ, కాప్రా**

నిజాం పునాదులను కదలించిన తెలంగాణ సాయుధ పోరాటంలో అగ్రగామిగా నిలిచి ప్రజల పక్షాన పోరాటం చేసిన కామ్రేడ్ చంద్ర రాజేశ్వర్ రావు స్ఫూర్తితో ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి. ఎస్. బోస్ అన్నారు . చంద్ర రాజేశ్వర్ రావు 31వ వర్ధంతి సందర్భంగా ఇసీఐఎల్ లోని నీలం రాజశేఖర్ రెడ్డి భవన్ లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి ఎస్. బోస్ మాట్లాడుతూ ప్రజల అభ్యున్నతి కోసం, సామాజిక ప్రగతి కోసం నిరంతరం జరుగుతున్న విప్లవ పోరాటాల్లో చంద్ర వ్యక్తిత్వం గుర్తించబడినదని,8 శతాబ్దాల పైగా తాడిత, పీడిత ప్రజల సేవల్లో ఆయన రాజకీయ జీవితం అజేయమైనదిగా నిరూపితమైనదన్నారు. కృష్ణాజిల్లాలో ఫ్యూడలిజం దొరలకు, జమీందారులకు, జాగీరుదారులకు వ్యతిరేకంగా రాజీలేని పోరాటాన్ని కొనసాగించి రైతాంగంలోనూ.




గ్రామీణ పేద ప్రజానీకంలోనూ చైతన్యాన్ని పురికొల్పారన్నారు. దాదాపు 4 దశాబ్దాలకు పైగా చల్లపల్లి జమీందారులకు వ్యతిరేకంగా విరోచిత పోరాటం సాగించడం ద్వారా 2500 ఎకరాల జమీందారు భూములను భూమిలేని నిరుపేద వ్యవసాయ కార్మికులకు పంచిపెట్టారన్నారు. 40వ దశకంలో అప్పటి నిజాం ఆంధ్ర ప్రాంతమైన హైదరాబాద్ సంస్థానంలో నిజాం రాచరికానికి, వెట్టి చాకిరికి, భూస్వామ్య విధానానికి, వ్యతిరేకంగా ఉద్యమమే ఊపిరిగా, పోరాటమే ధ్యేయంగా ఎంచుకొని రైతులను, వ్యవసాయ కార్మికులను సమైక్యం చేసి సాయుధ పోరాటంలో చంద్ర నిర్వహించిన పాత్ర మరువలేమని వారు ఉద్ఘా టించారు.సామాజిక న్యాయం ఆయన చిరకాల వాంఛ అని. దేశ అభ్యుదయం, స్వాతంత్ర పరమార్ధం, సామాజిక, సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని సాధించేందుకు ప్రజాస్వామ్యం సాధనంగా ఉపయోగ పడాలన్నది చంద్ర అభిలాష అన్నారు. జీవతం కడక్షణం వరకు కమ్యూనిస్టుల ఐక్యత కోసం, అసంఖ్యాక భారత జనవాళికి విముక్తికోసం తపించిన చంద్ర జీవితం పోరాటాలకు సిద్ధాంత నిబద్ధతకు పర్యాయపదమన్నారు. కార్యక్రమంలో సీపీఐ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి జీ. దామోదర్ రెడ్డి, సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్.శంకర్ రావు, ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె. ధర్మేంద్ర, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి సత్య ప్రసాద్ , సీపీఐ మండల కార్యవర్గ సభ్యులు నారా నర్సింహా,రాఘవేంద్రరావు, సాయిలు, కిరణ్, మురహరి, నదీమ్, మురళి తదితరులు పాల్గొన్నారు.

# ఎంపి ఈటెల ను కలసిన పొన్నల్ గ్రామస్తులు

**తెలంగాణ వీణ, మేడ్చల్ జిల్లా 9 :**


మల్కాజ్ గిరి ఎంపి ఈటల రాజేందర్ ను పొన్నాల్ గ్రామ ప్రజలు బుధవారం మర్యాధపూర్వకంగా కలిశారు. ఈటల రాజేందర్ నివాసంలో శామీర్ పేట్ మండలం పొన్నాల్ గ్రామానికి చెందిన పలువురు ఎంపి ఈటల రాజేందర్ ను బుధవారం కలిసి గ్రామంలో పలు సమస్యలపై వివరించారు. పొన్నాల్ గ్రామంలో వీధి దీపాలు, సిసి రోడ్లు, డ్రైనేజీ, ప్రభుత్వ స్కూల్ లో ఉన్న పలు సమస్యలపై ఎంపి ఈటల రాజేందర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. దీనికి ఎంపి ఈటల రాజేందర్ సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారని పొన్నాల్ గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ రూరల్ జిల్లా బిజేపి అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్, శామీర్ పేట్ మండల బిజేపి అధ్యక్షులు కొరివి కృష్ణ ముదిరాజ్, మాజీ అధ్యక్షులు కైర యాదగిరి, పలువురు బిజేపి నాయకులు, పొన్నాల్ గ్రామస్తులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

**తెలంగాణ వీణా, చేగుంట**

చేగుంట. మండల కేంద్రానికి చెందిన గడ్డమీది స్వరూప అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న అయిత పరం జ్యోతి బాదిత కుటుంబ సభ్యులను పరామర్శించి స్వరూప మరణించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తనవంతుగా సాయంగా బాధిత కుటుంబానికి 3000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో అయిత పరంజ్యోతి తో పాటు తెలియర్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీశైలం శ్రీనివాస్, మాజీ వార్డ్ మెంబర్ కట్ట శ్రీనివాస్, గడ్డమీది సత్యనారా యణ, నరేందర్, చిట్టమైన సత్యనారాయణ, స్వామి, బాసం రాయిశెట్టి, తదితరులు పాల్గొన్నారు.



# సామాజిక ఆరోగ్య కేంద్రంలో స్వచ్ఛ భారత్

**తెలంగాణ వీణ, మేడ్చల్ 9 :**

భారతదేశ మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి శతజయంతి ఉత్సవాల సందర్బంగా బిజేపి నాయకులు స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. శామీర్ పేట్ మండల కేంద్రంలో బుధవారం ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న చెత్తను బిజేపి నాయకులు తొలగించి స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. వాజ్ పేయి శతజయంతి ఉత్సవాల్లో భాగంగా మండల వ్యాప్తంగా స్వచ్ఛ భారత్ కార్యక్రమాలు నిర్వహిస్తామని బిజేపి నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో శామీర్ పేట్ మండల బిజేపి అధ్యక్షులు కొరివి కృష్ణ ముదిరాజ్, మాజీ అధ్యక్షులు కైర యాదగిరి, జిల్లా నాయకులు మామిళ్ల అశోక్, మండల బిజేపి నాయకులు శ్రీకాంత్ రెడ్డి, కుమార్, వెంకటేశం, తుంకి బాస్కర్, తులసి కృష్ణ, నర్సింగ్ రావు, శ్రీకాంత్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు..




### సిరిసిల్ల పోపా ఆధ్వర్యంలో..


# 10 నుంచి పాలిసెట్ ఉచిత శిక్షణా శిబిరం

**తెలంగాణ వీణ న్యూస్ ముస్తాబాద్**

పదవ తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులకు పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షకు సిద్ధం చేయడానికి 30 రోజులపాటు ఉచిత పాలిటెక్నిక్ శిక్షణ కార్యక్రమం ఈనెల 10 నుంచి సిరిసిల్ల పోపా ప్రారంభించనుంది.సిరిసిల్ల పద్మశాలి అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పాలిటెక్నిక్ ఉచిత శిక్షణ శిబిరం సిరిసిల్ల ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ఆవరణలో నిర్వహించనున్నట్లు సిరిసిల్ల పోపా ఉపాధ్యక్షులు మామిడాల భూపతి ఒక ప్రకటనలో తెలిపారు. గూగుల్ షీట్ ద్వారా విద్యార్థులు తమ పేరు నమోదు చేసుకోవాలని కోరారు. శిక్షణా శిబిరం కార్యస్థలమైన సిరిసిల్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పదవ తేదీ సాయంత్రం ప్రారంభమై, ప్రతిరోజు 4 గంటల నుండి- 6.30 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

# బ్రాహ్మణ వధూ- వరుల వివాహ పరిచయ వేదిక

**తెలంగాణవీణ, కాప్రా బీ**



ఈ నెల 13న జరిగే రాష్ట్ర స్థాయి బ్రాహ్మణ వధూ - వరుల వివాహ పరిచయ వేదికను బ్రాహ్మణులు అందరు సద్వినియోగం చేసుకోవాలనీఈసీఐఎల్ భవానీ వివాహ వేదిక "నిర్వాహకులు భవాని తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏప్రిల్ 13న కమలా నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో భవానీ వివాహ పరిచయ వేదిక ఆధ్వర్యంలో బ్రాహ్మణ వధూ- వరుల వివాహ పరిచయ వేదికను ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు.ఉదయం 10 నుండి నుండి సాయంత్రం 4 వరకు కొనసాగుతుందని, ఆసక్తి గలబ్రాహ్మణులు అందరు ఈ సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాల కొరకు 9704656103/9848888064 ల ద్వారా సంప్రదించవచ్చన్నారు.ఇతర వివరాలను www. bhavanimatrimony website తెలుసుకోవచ్చన్నారు. మరిన్ని వివరాలకు 9533608887 నంబర్లలో సంప్రదించి ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు.

# షూట్ల బూట్ల బ్లూ షర్ట్స్ జై భీమ్ ర్యాలీ కరపత్రం విడుదల

**తెలంగాణ వీణ/ఓయూ:**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా హైదరాబాద్ లో నిర్వహించే షూట్ల బూట్ల జై భీమ్ ర్యాలీ కరపత్రం ఈరోజు ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి మరియు అంబేద్కర్ ఉత్సవ కమిటీ చైర్మన్ డాక్టర్ మీసాల మల్లేష్, అంబేద్కర్ ఉత్సవ కమిటీ కన్వీనర్ రాపోలు రాములు మరియు జై భీమ్ ర్యాలీ కన్వీనర్ల చేతుల మీదుగా ఈరోజు హబ్సిగూడ లో విడుదల చేయడం జరిగింది. ఏప్రిల్ 14 నిర్వహించే ఈ ర్యాలీకి తెలంగాణ వ్యాప్తంగా లక్షలాదిగా తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఉత్సవ కమిటీ కన్వీనర్ గజ్వలి మల్లికార్జున్,డాక్టర్ బొమ్మెర స్టాలిన్, బోరెల్లి సురేష్, కొమ్ము తిరుపతి, వరలక్ష్మి, చాగంటి శేఖర్, జోగు గణేష్, మీసాల మహేష్ తదితరులు పాల్గొన్నారు.




# ఓయూలో ఘనంగా ఎన్ఎస్ యుఐ ఆవిర్భావ వేడుకలు

## మెగా రక్తదాన శిబిరానికి విశేష స్పందన

### హాజరైన గుమ్మడి వెన్నెల, రియాజ్, మోతె శ్రీలత శోభన్ రెడ్డి, రోహిన్ రెడ్డి, రితేష్ రావు

**తెలంగాణ వీణ/ఓయూ:**

తెలంగాణ అత్యవసర పరిస్థితుల్లో బాధితులకు రక్తదానం చేసేవారు ప్రాణదాతలతో సమానమని ,రాష్ట్ర సాంస్కృతిక సారథి కార్పొరేషన్ చైర్ పర్సన్ గుమ్మడి వెన్నెలగద్దర్, గ్రంధాలయ కార్పొరేషన్ చైర్మన్ రియాజ్, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత రెడ్డి, కాంగ్రెస్ ఖైరతాబాద్ జిల్లా అధ్యక్షుడు రోహిన్ రెడ్డి అన్నారు. బుధవారం ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ ఆవరణలో అధ్యక్షుడు మేడ శ్రీను ఆధ్వర్యంలో ఎన్ఎస్ యుఐ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ యుఐ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని వారు ప్రారంభించారు. రక్తదానం చేయడం ద్వారా శరీరానికి ఆరోగ్యం కలుగుతుందని, అపోహలను నమ్మొద్దని, యువత రక్తదానం చేసేందుకు ముందుకు రావాలన్నారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం గత 55 ఏండ్లుగా ఎన్ఎస్ యుఐ అలుపెరగని పోరాటం నడుపుతుందన్నారు. యువత మహనీయుల స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ఇచ్చిన మాట ప్రకారం ఉద్యోగ నియామకాలు చేపట్టిందన్నారు. జాబ్ క్యాలెండర్ ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకే రాజీవ్ యువ వికాసం పథకం రూపొందించామన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ యుఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు రితేష్ రావు,యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మిట్టపల్లి వెంకటేష్,తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుడు మోతే శోభన్ రెడ్డి,నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉషా కిరణ్,తెలంగాణ మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి చింతపల్లి నిర్మలారెడ్డి అక్క,జేఏసీ రాష్ట్ర కన్వీనర్ శ్రీరాముల శివ ,ఎన్ఎస్ యుఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రచనా రెడ్డి,సింగరేణి ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు గొల్ల రమేష్,ఆర్ట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కొండ నాగేశ్వర్ రావు , మరియు ఎన్ఎస్ యుఐ రాష్ట్ర నాయకులు, హెచ్ సీయు ఎన్ఎస్ యుఐ నాయకులు,మరియు హైదరాబాద్ జిల్లా ఎన్ఎస్ యుఐ నాయకులు, రంగారెడ్డి జిల్లా ఎన్ఎస్ యుఐ నాయకులు, ఓయూ ఎన్ఎస్ యుఐ నాయకులు వికాస్ యాదవ్, సాయి ఓంకార్ గౌడ్ ,రాణి రాథోడ్ ,మోహన్, శంకర్, సురేష్, అభిలాష్, వీరు, అనిల్, కృష్ణ, రవి, రామచందర్, విద్యార్థిని విద్యార్థులు కార్యకర్తలు విద్యార్థులు పరిశోధక విద్యార్థులు ప్రజా సంఘ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.







# అంబేద్కర్ జయంతి ఉత్సవాల కరపత్రం ఆవిష్కరణ

**తెలంగాణ వీణ/తార్నాక:**

ఈ నెల 14న శాంతినగర్ చౌరస్తాలో నిర్వహించతలపెట్టిన భారత రాజ్యాంగ నిర్మాత డా. బిఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల ఆహ్వాన పత్రిక, కరపత్రాన్ని బుధవారం లాలాపేటలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంజరీ నర్సింగ్ హోమ్ అధినేత, అంబేద్కర్వాది డాక్టర్ ఆంజనేయులు ముఖ్యతిథిగా పాల్గొని ఉత్సవాల ఆహ్వాన పత్రిక, కరపత్రాన్ని ఆవిష్కరించారు. బోధించు, సమీకరించు, పోరాడు అనే అంబేద్కర్ బోధనలను ప్రజల్లో పెద్ద ఎత్తున ప్రచారంలోకి తీసుకెళ్లాలనీ ఈ సందర్భంగా డా. ఆంజనేయులు సూచించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ నాయకులు ముత్యాల గీతాదయాకర్రావు, కుమార్ షాను జితేందర్ తదితరులున్నారు.



# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందించిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి

**తెలంగాణ వీణ, చేగుంట**

చేగుంట మండలం చిన్న శివనూర్ గ్రామం కొఠారి అరవింద్ లి60000 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ ను అందించిన లిదుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి.లి ఈ కార్యక్రమంలో చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ రెడ్డిపల్లి ఫ్యాక్స్ చైర్మన్ మేకల పరమేష్ ఉపాధ్యక్షులు శ్రీనివాస్ జనరల్ సెక్రెటరీ కొండి శ్రీనివాస్ మహేశ్ మోజమిల్ ,ఎస్సీ సెల్ స్టాలిన్ నర్సింలు దుబ్బాక నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ ఉద్దీన్ ఉపాధ్యక్షులు బోల్ల ప్రశాంత్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ నాయక్ ఉపాధ్యక్షులు శ్రీకాంత్ కిసాన్ సెల్ చౌదరి శ్రీనివాస్ రాంపూర్ మాజీ సర్పంచ్ కాషాబోయిన భాస్కర్ మాజీ దుబ్బాక యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సాయికుమార్ గౌడ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు జూకంటి రాజా గౌడ్ కన్యారాం సతీష్ సంద్రుగు శ్రీకాంత్ అయిత పరంజ్యోతి రెడ్డిపల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు నరసింహ చేన్నసేన, నాగరాజు, బలరాం,శ్రీనివాస్, నదిమ్ కార్యకర్తలు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# శస్త్ర చికిత్స కోసం రెండున్నర లక్షల ఎల్ఓసి అందజేత

**తెలంగాణ వీణ న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

మోర్తాడ్ మండలం ధర్మోర గ్రామానికి చెందిన పత్రి సంయుక్త శస్త్ర చికిత్స కొరకు బాల్కొండ నియోజకవర్గం ఇన్చార్జి ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి చొరవ తీసుకొని ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రెండున్నర లక్షల ఎల్ఓసిని అందజేశారు. సంయుక్త కుటుంబీకులు, సునీల్ కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.



# ఎమ్మెల్యే చేతుల మీదుగా సిసి రోడ్ ఏర్పాటుకు శంకుస్థాపన

**తెలంగాణ వీణ న్యూస్ ముస్తాబాద్**

మానకొండూర్ నియోజకవర్గం ఇల్లంతకుంట మండల కేంద్రంలో బుధవారం శాసనసభ్యులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ, కలెక్టర్ సందీప్ కుమార్ జాతో కలిసి 50 లక్షల సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన నిర్వహించారు.




# రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 12 యూనివర్సిటీలలో బందుకు పిలుపునిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్స్ అసోసియేషన్ సభ్యులు

**తెలంగాణ వీణ/ఓయూ:**

కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల అక్రమ అరెస్టులను ఖండిస్తూ రేపు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 12 యూనివర్సిటీలలో బందుకు పిలుపునిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్స్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు. రానున్న రోజుల్లో ప్రభుత్వం తమకు అనుకూలంగా ప్రకటన ఇవ్వని పక్షంలో 12 యూనివర్సిటీలను స్తంభింపచేస్తామని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే జీవో నంబర్ 21ను రద్దు చేయాలని అసోసియేషన్ డిమాండ్ చేసింది. కాంట్రాక్టు అధ్యాపకుల సమస్యలను పరిష్కరించాలని ఉస్మానియా యూనివర్సిటీలోని ఆర్ట్స్ కళాశాల వద్ద భారీ ర్యాలీ నిర్వహించారు. అన్ని యూనివర్సిటీలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులకు బేసిక్, డిఎ, హెచ్ఆర్ఎ, 3% ఇంక్రిమెంట్ తో కూడిన స్కేల్ ను అమలుచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ ధర్మతేజ, డాక్టర్ పరుశరామ్, డాక్టర్ సీమర్ల విజేందర్ రెడ్డి, డాక్టర్ ఉపేందర్, డాక్టర్ వేల్పుల కుమార్, డాక్టర్ మహేశ్వర్ రెడ్డి, డాక్టర్ గంగా కిషన్, డాక్టర్ సురేష్ నాయక్, డాక్టర్ దశరథం, డాక్టర్ రమేశ్వర్ రావు, డాక్టర్ శ్రీధర్ లోదా, రేష్మారెడ్డి, డాక్టర్ మోడెమ్ రవి, డాక్టర్ ఓ. కృష్ణయ్య, డాక్టర్ తాలపల్లి వెంకటేష్, డాక్టర్ మహేందర్, డాక్టర్ అరుణ్, డాక్టర్ కిరణ్, డాక్టర్ అశోక్, డాక్టర్ వాణి, డాక్టర్ హరీష్, డాక్టర్ అర్జున్ తదితరులు పాల్గొన్నారు.










# రాజన్న ఆలయ విస్తరణకు శ్రీకారంఉన్నత అధికారులతో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక సమావేశం

**తెలంగాణ వీణ న్యూస్ ముస్తాబాద్**

రాజన్న ఆలయ విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారము హైదరాబాద్ లోని ప్రజా భవన్ లో ఆయన అధ్యక్షతన శ్రీ రాజ రాజేశ్వర స్వామి దేవస్థాన ఆలయ విస్తరణ పనులపై దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యార్, దేవాదాయ ధర్మాదాయ శాఖ ఓఎస్డీ సోమరాజు సమక్షములో సమావేశము నిర్వహించారు. కమిషనర్ శ్రీధర్ వీడియో కాన్ఫరెన్స్ లో రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు విషయాలను చర్చించి పలు నిర్ణయాలను తీసుకున్నట్లు ఆది శ్రీనివాస్ తెలిపారు. ఆర్కిటెక్ట్ చే తయారు చేయబడిన ఆలయ విస్తరణ పనులకు సంబంధించిన నమూనాను పరిశీలించి కొన్ని మార్పులు, చేర్పులు రెండు రోజులలోగా చివరి ప్లాన్ తయారు చేయవలసిందిగా ఆర్కిటెక్ట్ ను ఆదేశించినారు. ఇట్టి పనులు చేపట్టుటకు ఆర్ అండ్ బి శాఖ మరియు దేవాదాయ శాఖ అధికారులతో కమిటీ ఏర్పాటు చేయుటకు నిర్ణయించనైనదని తెలిపారు. ఈ నెల 15న కమీషనర్, దేవాదాయ ధర్మాదాయ శాఖ, ఆర్ అండ్ బి అధికారులతో పాటు కలిసి వేములవాడ ఆలయ పర్యటన అనంతరం తదుపరి చివరి ప్లాన్ పైన తగు సూచనలకు మరోసారి శృంగేరీ పీఠం వారి వద్దకు వెళ్ళుటకు నిర్ణయించినట్లు తెలిపారు. ఈ నెల 20 తేది లోపు పీఠాధిపతి సూచనలు తీసుకొని ఈ నెల 21వ తేదీన టెండరు ప్రక్రియ చేపట్టుటకు అధికారులను ఆదేశించినట్లు పేర్కొన్నారు.లిరాజన్న దర్శనాల కోసం ప్రత్యేక ఏర్పాట్లులిరాజన్న దర్శనం కోసం వచ్చే భక్తులకు ఇబ్బంది కలిగించకుండా జూన్ 15 నుండి శ్రీ భీమేశ్వర స్వామి ఆలయములో భక్తులకు దర్శనములు, అభిషేకములు, అన్నపూజాలు, కోడె మొక్కుబడి



మొదలగునవి జరిపించుటకు నిర్ణయించినట్లు తెలిపారు. జూన్ 10 లోపు శ్రీ భీమేశ్వర స్వామి ఆలయము వద్ద భక్తుల సౌకర్యార్థము క్యూలైన్లు ఏర్పాటు చేసి, వేద పాఠశాల ముందు స్థలములో శృంగేరీ శంకర మఠం ఖాళీ స్థలములో తాత్కాలిక షెడ్లు ఏర్పాటు చేసి అభిషేకములు, నిత్య కళ్యాణాల నిర్వహణ ఏర్పాట్లకు ఆలయ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశములో రాజేశ్వర్ రెడ్డి, చీఫ్ ఇంజనీర్ (సివిల్), ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరావు దేవాదాయ శాఖ అడిషనల్ కమిషనర్ స్థపతి, దుర్గాప్రసాద్, ఆలయ ఈవో కే వినోద్,. టి రాజేష్, రఘునందన్, శరత్ కుమార్, సురేష్ అర్చకులు దేవస్థానము వారు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్ర గ్రంథాలయంలో డిజిటల్ లైబ్రరీని ప్రారంభించిన కలెక్టర్

## నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని పిలుపు

**తెలంగాణ వీణ న్యూస్ ప్రతినిధి**

**నిజామాబాద్ బ్యూరో**

జిల్లా కేంద్ర గ్రంథాలయంలో నూతనంగా అందుబాటులోకి తెచ్చిన డిజిటల్ లైబ్రరీ విభాగాన్ని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు బుధవారం లాంఛనంగా ప్రారంభించారు. పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్న విద్యార్థిని, విద్యార్థులు, నిరుద్యోగ యువత కోసం ఇంటర్నెట్ సేవలతో కూడిన డిజిటల్ లైబ్రరీ కోసం కలెక్టర్ ప్రత్యేకంగా రూ. ఐదు లక్షల నిధులను సమకూర్చారు. ఈ నిధులతో ఇంటర్నెట్ సదుపాయంతో కూడిన పది కంప్యూటర్లతో డిజిటల్ లైబ్రరీని నెలకొల్పారు. దీనిని ప్రారంభించిన సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్న అనేక మంది నిజామాబాద్ జిల్లాకు చెందిన యువతీ యువకులతో పాటు ఇతర జిల్లాల నుండి కూడా నగరానికి వచ్చి జిల్లా కేంద్ర గ్రంథాలయం సేవలను వినియోగించుకుంటున్నారని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని వారికి డిజిటల్ లైబ్రరీ కూడా అందుబాటులో ఉంచాలనే ఉద్దేశ్యంతో దీనిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోటీ పరీక్షలు, వివిధ ఉద్యోగ నియామకాలకు సంబంధించిన పరీక్షల మెటీరియల్ ను ఆన్లైన్ ద్వారా సేకరించుకునేందుకు డిజిటల్ లైబ్రరీ ద్వారా వీలు కలిగిందన్నారు. ఉద్యోగార్థులు దీనిని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ హితవు పలికారు. విద్యార్థులు, నిరుద్యోగ యువతకు అవసరమైన మరిన్ని బుక్స్, జర్నల్స్ ను సమకూర్చడంతో పాటు డిజిటల్ లైబ్రరీలో అదనపు కంప్యూటర్లను ఏర్పాటు చేయిస్తామని అన్నారు. జిల్లా గ్రంథాలయంలో స్థలం సరిపోవడం లేదని, ఈ సమస్యను అధిగమించేందుకు తక్షణమే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇప్పటికే పాత డీఈఓ కార్యాలయంలోని పలు గదులను రీడింగ్ రూమ్ గా వినియోగించుకోవడం జరుగుతోందని గుర్తు చేశారు. పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న వారి కోసం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, తదితరులు చొరవ చూపి గత నెలలో మధ్యాహ్న భోజన సదుపాయం సమకూర్చడం అభినందనీయమని అన్నారు. జిల్లా



గ్రంథాలయం సేవలను వినియోగించుకుని ఇటీవలే సుమారు 160 మంది వరకు యువతీ యువకులు పోటీ పరీక్షలలో ప్రతిభను చాటి వివిధ శాఖలలో ప్రభుత్వ కొలువులు సాధించడం పట్ల కలెక్టర్ హర్షం వ్యక్తం చేశారు. ప్రస్తుతం డిజిటల్ లైబ్రరీ కూడా అందుబాటులోకి వచ్చినందున పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుంటూ మంరింత మంది పోటీ పరీక్షలలో ప్రతిభ కనబరచాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా డిజిటల్ లైబ్రరీలో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించిన కలెక్టర్, యువతీ, యువకులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, నిజామాబాద్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నగేష్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బుగ్గారెడ్డి, అధికారులు, సిబ్బంది రాజారెడ్డి, నరేష్ రెడ్డి, తారకం, రాజేశ్వర్, శ్రీకాంత్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రంప్ నిర్ణయాలతో మార్కెట్లపై ప్రభావం

## ట్రంప్ సుంకాలపై చైనా ఎదురుదాడి - ప్రతీకార సుంకాలతో బదులు తీర్చుకున్న డ్రాగన్

**న్యూఢిల్లీ,ఏప్రిల్9(తెలంగాణ వీణ):**

అగ్రరాజ్యం అమెరికా, డ్రాగన్ దేశం చైనా మధ్య టారిఫ్ వార్ మరింత ముదిరింది. ఈ వ్యవహారం ఆసియా మార్కెట్లపై తీవ్ర ప్రభావం చూపుతోంది. దీంతో మార్కెట్లు ఒడిదుడుకులకు లోనవుతున్నాయి. ట్రంప్ సుంకాల నిర్ణయంతో లక్షల కోట్లు మదుపురుల పెట్టబడి ఆవిరవుతోంది. దేశంలో వ్యతిరేకత వస్తున్నా..అనేక దేశాలు హెచ్చరిస్తున్నా ట్రంప్ మూర్ఖంగా వ్యవహరిస్తున్నారు. ఈ క్రమంలో ట్రంప్ బెరింపులను చైనా కూడా పట్టించుకోవడం లేదు. అమెరికా ఇటీవల ప్రతీకార సుంకాలను ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ సుంకాలపై చైనా గట్టిగానే బదులిచ్చింది. డ్రాగన్ దేశం సైతం ప్రతీకార సుంకాలను ప్రకటించింది. అయితే, సుంకాలను వెనక్కి తీసుకోవాలని.. లేకపోతే మరింత సుంకాలను ప్రకటించనున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరించారు. చైనా వెనక్కి తగ్గక పోవడంతో ట్రంప్ అన్నంత పని చేశారు. చైనా వస్తువులపై భారీగా సుంకాలను ప్రకటించారు. తాజా సుంకాలతో 104శాతానికి సుంకాలు చేరాయి. కొత్తగా ప్రకటించిన సుంకాలు వెంటనే అమలులోకి వస్తాయని వైట్‌హౌస్ వెల్లడించింది. ఏప్రిల్ 2న అమెరికా చైనాపై 34శాతం సుంకాలను విధించింది. దీనికి స్పందనగా డ్రాగన్ దేశం సైతం అగ్రరాజ్యంపై 34శాతం సుంకాలు విధించింది. చైనా కొత్తగా ప్రకటించిన 34శాతం సుంకాలను ఉపసంహరించుకోకపోతే 50శాతం అదనంగా సుంకాలను ప్రకటిస్తామని ట్రంప్ హెచ్చరించారు. ఏప్రిల్ 9 నుంచి అమలులోకి వస్తాయని.. దాంతో పాటు చైనాతో అన్ని చర్చలు సైతం రద్దు చేస్తామని స్పష్టంచేశారు. దీనికి అమెరికా ప్రతీకార సుంకాలు ఏకపక్షమని.. రెచ్చగొట్టడమేనంటూ చైనా స్పందించింది. తాము సైతం ప్రతీకార సుంకాలను ప్రకటించామని.. భవిష్యత్‌లోనూ మరిన్ని సుంకాలు పెంచు తామని ఘాటు-గా బదు లిచ్చింది. సార్వభౌమాధికారం, భద్రతా, అభివృద్ధి తదితర ప్రయో జనాలు కాపాడు కునేందుకు ప్రతీకార చర్యలు తీసుకుంటామని చైనా వాణిజ్యమంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. ఇదిలా ఉండగా.. ఏప్రిల్ 2న ట్రంప్ భారత్‌పై 26శాతం సుంకాలను విధిస్తున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే.వియత్నాంపై 46 శాతం, చైనాపై 34 శాతం, తైవాన్‌పై 32 శాతం, దక్షిణ కొరియాపై 25 శాతం, జపాన్‌పై 24 శాతం, యూరోపియన్ యూనియన్‌పై 20 శాతం సుంకాన్ని ప్రకటించారు. ఆయా దేశాలు అమెరికాపై చాలా ఎక్కువ సుంకాలను విధిస్తున్నాయని, వాటిపై ప్రతీకార సుంకాలను విధిస్తున్నామని ట్రంప్ వ్యాఖ్యానించారు. యూఎస్-చైనా టారిఫ్ వార్ మరింత ముదిరే అవకాశం ఉన్నది. అమెరికా విధించిన కొత్తగా ప్రకటించిన సుంకాలపై చైనా సైతం ఎంత మేర సుంకాలు విధిస్తుందో చూడాల్సిందే. టారిఫ్ వార్ మరింత ముదిరే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ టారిఫ్ వార్ కారణంగా ఇతర దేశాలపై సైతం భారీ ప్రభావం పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా స్టాక్ మార్కెట్లు కుప్పకూలిన విషయం తెలిసిందే. తాజాగా సుంకాల ప్రకటనతో మార్కెట్లు ఎలా గట్టెటెక్కుతాయో వేచి చూడా ల్సిందే.

# దేశీయంగా సంస్కరణలకు ఇదే సమయం

**ట్రంప్-చైనా సుంకాల నేపత్యంలో**

**జాగ్రత్తగా ఉండాలి**

**పెట్టుబడులు ఆకర్శంచేలా వ్యవహరించాలి**

**మాజీ ఆర్‌బిఐ గవర్నర్ రఘురామ రాజన్**

**న్యూఢిల్లీ,ఏప్రిల్9(తెలంగాణ వీణ):**

ప్రస్తుతం అమెరికా-చైనా మధ్య తీవ్రస్థాయిలో జరుగుతున్న వాణిజ్య యుద్ధం భారత్‌కు మంచి అవకాశాలు సృష్టిస్తుందని ప్రముఖ ఆర్థికవేత్త, ఆర్బీఐ మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్ అన్నారు. అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలు తలపడినప్పుడు వాణిజ్యంలో కొంత అస్థిరత ఉంటుందని చెప్పారు. ఈ సమయంలో భారత్ సరైన నిర్ణయాలు తీసుకొంటే లబ్ధి పొందుతుందన్నారు. అయితే ట్రంప్ నిర్ణయాలతో అమెరికా సెల్ఫ్‌గోల్ చేసుకొందని రఘురామ్ రాజన్ అభిప్రాయపడ్డారు. భారత్ చురుగ్గా వ్యవహరించి పెట్టుబడులు పెరిగేలా.. ఎగుమతులకు ప్రోత్సాహం లభించేలా అమెరికాతో వాణిజ్య చర్చలు జరపాలని అన్నారు. భారత్ ఇప్పుడు ఒక్క అమెరికాపైనే కాకుండా .. టారిఫ్‌ల విధానాన్నే పూర్తిగా సరళీకరించాల్సిన సమయం ఆసన్నమైందని చెప్పారు. భారత్ ఇప్పుడు ఆర్థిక రక్షణాత్మక వైఖరి నుంచి దూరంగా జరిగి.. వాణిజ్య, పెట్టుబడుల వాతావరణాన్ని సంస్క రించాల్సిన అవసరం ఉందని రాజన్ అభిప్రాయపడ్డారు. ఈ పరిస్థితులను అవకాశాలుగా భావించి భారత్ నిర్ణయం తీసుకోవాలన్నారు. పెట్టు బడులను ఆకర్షించేలా దేశీయంగా సంస్కరణలను చేపట్టాలని చెప్పారు. తూర్పు, ఉత్తర దేశాలతోపాటు-ఆర్సీఈపీ, ఆసియాన్ వంటి గ్రూపులు, చైనా, జపాన్ వంటి దేశాలతో వాణిజ్య సంబంధాలు బలోపేతం చేసు కోవాలన్నారు. బీజింగ్‌తో న్యూదిల్లీ వాణిజ్య లోటు- ఉన్నా.. బ్యాలెన్స్‌గా వ్యవహరించి నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. ట్రంప్ నిర్ణయాలు స్వల్పకాలానికి అమెరికాకు సెల్ఫ్‌గోల్‌లా పనిచేస్తాయని రాజన్ హెచ్చరించారు. ఆ దేశంలో నిరుద్యోగిత, ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టి.. ఫెడ్ వడ్డీరేట్లు- తగ్గించేందుకు సౌకర్యవంతంగా ఉన్న సమయంలో.. సొంత ఆర్థికవ్యవస్థనే ఆయన పట్టాలు తప్పిస్తున్నారన్నారు.

అమెరికాకు ఎగుమతులు చేయడంపై ఆధారపడిన వియత్నాం వంటి దేశాలు ఈ నిర్ణయాలతో తీవ్రంగా ఇబ్బంది పడుతున్నాయని చెప్పారు. వీటితో పోలిస్తే భారత్‌పై టారిఫ్‌ల ప్రభావం పరిమితిగా ఉంటుందని చెప్పారు. మన జీడీపీతో పోలిస్తే ఎగుమతులు తక్కువగా ఉండటమే ఇందుకు కారణమని రాజన్ అభిప్రాయపడ్డారు. మన వృద్ధిరేటు పైనా పెద్దగా ప్రతికూల ప్రభావం ఉండదన్నారు. ట్రంప్ టారిఫ్‌ల దెబ్బను తప్పించుకోవడానికి చైనా నుంచి వెళ్లిపోవాలని నిర్ణయించుకొన్న కంపెనీలకు భారత్ ఓ ఆకర్షణీయమైన ప్రదేశమని రాజన్ వెల్లడించారు. మనం సరైన నిర్ణయాలు తీసుకొంటే.. అమెరికా తక్కువ టారిఫ్‌లు విధించిన దేశాల్లో భారత్ ఉండటం, దేశీయంగా ఉన్న బలమైన మార్కెట్ వంటి భారీగా పెట్టు-బడులను తీసుకొచ్చే అవకాశం ఉంది. ఈ క్రమంలో ప్రభుత్వం పెట్టుబడులను ఆకర్షించే నిర్ణయాలు తీసుకోవడంతో పాటు-.. పన్ను చట్టాలను మరింత సరళీ కరించాలి.భారత్‌కు సేవారంగ ఎగుమతులకు మాత్రం టారిఫ్‌ల సెగ తాకలేదని చెప్పాలని రాజన్ వివరించారు. ఇటీ-వల కాలంలో దేశంలో సేవారంగ ఎగుమతులు తయారీ రంగాన్ని దాటేశాయన్నారు. ఇక అమెరికా టారిఫ్‌లు భారత్‌లో ద్రవ్యోల్బణ నియంత్రణకు కూడా ఉపయోగపడే అవకాశాలున్నాయని చెప్పారు. భారత ఎగుమతులు తూర్పు ఆసియా వంటి మార్కెట్ల వైపు చూస్తాయని.. అదే సమయంలో దేశీయ మార్కెట్లు- కూడా వాటిని ఆకర్షిస్తాయని చెప్పారు. ఇక చైనా ఉత్పత్తులకు అమెరికాలో ప్రవేశం కష్టం కావడంతో.. భారత్ వైపు మళ్లే అవకాశం ఉన్నట్లు- వెల్లడించారు. ఇక టారిఫ్‌లు ఇలానే కొనసాగితే మాత్రం ప్రపంచంలో ఆర్థిక మాంద్యం ఏర్పడే ప్రమాదం ఉందని రాజన్ అంచనా వేశారు. .

# దేశీయంగా ఆక్వా మార్కెట్ పెంచాలి

## - ప్రతీకార సుంకాలను అవకాశంగా తీసుకోవాలి

## - దేశీయంగా వాడకం పెంచేలా చర్యలు చేపట్టాలి

**ఏలూరు,ఏప్రిల్9(తెలంగాణ వీణ):**

మన దేశ ఆక్వా ఎగుమతులపై అమెరికా 26 శాతం సుంకం విధించడంతో రొయ్యల సాగు రైతులు బేజారవుతున్న వేళ,చంద్రబాబు ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.

రొయ్యలను దేశంలోని మార్కెట్లకు ఎగుమతి చేసి, నష్టాలను పూడ్చుకునేలా ఆక్వా రైతులకు తోడ్పాటు ఇవ్వాలి. దీంతో మాంసం ప్రియులకు రొయ్యలు అందుబాటులోకి వచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేయాలి. ఈ సంక్షోభాన్ని వ్యాపార అవసరంగా మార్చుకోగలిగితే మంచిది. ట్రంప్ టారిఫ్‌లతో మన ఆక్వా రంగం కుదేలవుతున్న వేళ దేశీయంగా మార్కెట్‌ను పెంచితే మంచిది. దేశంలో 60శాతం మంది మాంసం ప్రియులకు రొయ్యలు దక్కడం లేదు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం భరోసా ధర కల్పించి రైతులకు ఊరట కల్పించేలా చర్యలు తీసుకోవాలి.సవాలక్ష సమస్యతో సతమతమవుతున్న ఆక్వా రైతులకు అమెరికా విధించిన 26 శాతం సుంకం కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. ఇప్పటికే ఆక్వా రైతులు సమావేశాలు ఏర్పాటు- చేసుకుని ఒక నిర్ణయానికి వచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒకటి, రెండు రోజుల్లో స్పందించి తమ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోకపోతే మూకుమ్మడిగా క్రాప్‌హాలిడే ప్రకటించేందుకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరిస్తున్నారు. అయితేఇం÷-దుకు ప్రత్యామ్నాయ మార్గాలు ఆలోచించాలి. వంద కౌంట్‌ను రూ.220కు కొనుగోలు చేయాలని ఎగుమతి వ్యాపారులకు చంద్రబాబు సూచించారు. అయితే, ఈ ధర తమకు గిట్టుబాటు- కాదని రైతులు అంటున్నారు. మిర్చి రైతుల పరిస్థితి మాదిరిగానే తమ పరిస్థితీ మారనుందని, భవిష్యత్తులో ఈ ధర పెరగకపోగా తగ్గిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వాతావరణ ప్రతికూల పరిస్థితులు, విద్యుత్ కోతలను అధిగమించి రైతులు ఈ ఏడాది రొయ్యలను సాగు చేశారు. గత పదేళ్లలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది ఫిబ్రవరిలో రొయ్యలకు మంచి ధర లభించింది. 30 కౌంట్‌కు రూ.610 చొప్పన అంతర్జాతీయ మార్కెట్‌లో డిమాండ్ ఏర్పడింది. అదే సమయంలో 100 కౌంట్ ధర రూ.260 నుంచి రూ.270 వరకూ పలికింది. దీంతో, వేసవిలో కూడా లాభాల పంట పండిస్తుందనే ఆశతో మార్చిలో రైతులు ఉత్సాహంగా సాగు ప్రారంభించారు. అయితే, అమెరికా ప్రతీకార సుంకం ప్రభావం ఆక్వా రంగంపై తీవ్రంగా పడింది. రొయ్యల ధరలు ఒక్కసారిగా పతనమయ్యాయి. 100 కౌంట్ రూ.200కు పడిపోయింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ధరపై రైతులు పెదవి విరుస్తున్నారు. కౌంట్ ఒక్కంటికీ రూ.20 నష్టం ప్రస్తుతం వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో పెద్ద రైతుల వద్ద రూ.10 వ్యత్యాసంలో ఆ ధరకు కొనుగోలు చేస్తున్నారు, చిన్న రైతులను దళారులు నిలువు దోపిడీ చేస్తున్నారు. ప్రభుత్వ మద్దతు ధరకు రూ.20 నుంచి రూ.30 వరకూ కోత విధిస్తున్నారు. చెరువు నుంచి పట్టిన తర్వాత నిల్వ చేసుకునే అవకాశాలు లేకపోవడంతో తెగనమ్ముకోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. అమెరికా వైఖరిలో మార్పులేకపోతే భవిష్యత్తులో ధర మరింత తగ్గిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం 50 కౌంట్ రూ.320కు మించడంలేదు. 80 కౌంట్ రూ.240 మాత్రమే ఉంది. అత్యధిక మంది రైతుల వద్ద 100 కౌంట్ పంట ఉంది. ఎకరా విస్తీర్ణంలో రొయ్యల సాగుకు రూ.90 వేల నుంచి రూ.1.25 లక్షలకు వరకూ పెట్టుబడి అవుతోంది. ఎకరాకు 3 నుంచి 4 టన్నుల దిగుబడి వస్తుంది. పంట బాగా ఉంటే ఒక్కోసారి 5 టన్నుల వరకూ కూడా వచ్చే అవకాశం ఉంది. .ప్రస్తుతం ప్రభుత్వం ప్రకటించిన ధరకు ఎకరాకు రూ.10 వేల నుంచి రూ.30 వేల వరకూ నష్టం వస్తుందని ఆందోళన చెందుతున్నారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో 1.10 లక్షలు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 80 వేల ఎకరాల్లో రొయ్యల సాగు జరుగుతోంది.

# వక్ఫ్ బిల్ కి వ్యతిరేకంగా ఆదిలాబాద్ లో జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటు

**తెలంగాణ వీణ న్యూస్ ఆదిలాబాద్ :**

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో బుధవారం రోజు వక్ఫ్ బిల్ కి వ్యతిరేకంగా ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు, ఆదిలాబాద్,తెలంగాణ.జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది.కమిటీ సమావేశంలో అడ్వకేట్ ముహమ్మద్ గౌస్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని,ఈ బిల్లు ద్వారా ముస్లింలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాయడమేనని,రాజ్యాంగాన్ని గౌరవించే ప్రతి పౌరుడు దీనిని వ్యతిరేకించాలని,ఇందులో హిందూ సోదరుల సహాయం కూడా తీసుకుంటామని చెప్పారు.వచ్చే శుక్రవారం ప్రతి మసీదు వద్ద ముస్లిం సోదరులు నిరసనలు చేపట్టాలని,చేతికి నల్ల పట్టి ని కట్టి,సైన్ బోర్డులతో నినాదాలు చేయాలని పిలుపు నిచ్చారు.ఏ ఒక్కరికి ఇబ్బంది కలిగించకుండా రాజ్యాంగ పరిధిలో ఉంటూ నిరసన తెలియజేయాలని అన్నారు.



# బిసి గురుకుల విద్యార్థులకు సెయిలంగ్ శిక్షణ

## సోసైటీ కార్యదర్శి బడుగు సైదులు వెల్లడి

**హైదరాబాద్,ఏప్రిల్9(తెలంగాణ వీణ):**

విద్యార్థుల్లో చదువుతో పాటు వారి ఆసక్తిని గమనించి అనుగుణంగా అనేక అంశాలపై శిక్షణ ఇచ్చేందుకు బీసీ గురుకుల విద్యాసంస్థ అత్యధిక ప్రాధాన్యత ఇస్తుంది. ఇందులో భాగంగా బిసీ గురుకుల విద్యార్థులకు సెయిలింగ్ క్రీడ ద్వారా శాస్త్రీయ శిక్షణతో పాటు నీటిలో నైపుణ్యం, సహనం, చురుకుదనం వంటి లక్షణాలను పెంపొందించే లక్ష్యంతో యాచ్ క్లబ్ ఆద్వర్యంలో హుస్సేన్ సాగర్ లో శిక్షణ ఇస్తున్నారు. ఈ శిక్షణలో అసాధారణ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు బేసిక్ ఫౌండేషన్ కోర్సుకు అర్హత సాధిస్తారు. బేసిక్ కోర్సులో అర్హత పొందిన వారికి మెరుగైన శిక్షణ ఇవ్వడంతో పాటు- వారు జాతీయ, అంతర్జాతీయ సెయిలింగ్ పోటీ-ల్లో పాల్గొన్నే నైపుణ్యం వస్తుంది. 2026 లో జరిగే ఆసియన్ గేమ్స్ , 2028 జరిగే ఒలింపిక్స్ లో పాల్గొనే అవకాశం ఉంటుందని మహాత్మా జ్యోతిబా పూలే బీసీ గురుకుల విద్యాసంస్థల సోసైటీ కార్యదర్శి బడుగు సైదులు పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా బీసీ గురుకుల పాఠశాలలో చదువుతున్న 14 ఏండ్ల లోపు వయసు గల విద్యార్థులలో ఆసక్తి గలవారిని ఈ శిక్షణకు ఎంపిక చేశామని, బాలురు 32, బాలికలు 19మంది శిక్షణకు హాజరు అవుతున్నారని ఆయన తెలిపారు. ఈనెల 7వ తేదీ నుంచి 11 తేదీ వరకు ఐదు రోజుల పాటు ఈ శిక్షణ తరగతులు నిర్వహిస్తారని, బేసిక్ శిక్షణ పూర్తి చేసిన వారిలో బెస్ట్ అనిపించిన వారికి నెక్ట్స్ లెవల్ ట్రైనింగ్ ఉంటుదని జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో పాల్గొనేందుకు అవసరమైన శిక్షణ అందిస్తామని ఆయన వివరించారు.

# మాజీ గవర్నర్ తమిళసైకి పిత్ళ వియోగం

## సంతాపం తెలిపిన సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,ఏప్రిల్9(తెలంగాణ వీణ):**

తెలంగాణ మాజీ గవర్నర్ తమిళసై సౌందరరాజన్ తండ్రి,తమిళనాడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, గొప్ప సాహితీవేత్త కుమారి అనంతన్ (హరికృష్ణన్ నాడార్ అనంతకృష్ణన్) మరణం పట్ల ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మహాత్ముడి సిద్ధాంతాలను పునికిపుచ్చుకున్న దేశ భక్తుడు, తమిళ భాషా ప్రేమికుడు, అనంతన్ గారిని కోల్పోవడం ఎంతో బాధాకరం అని పేర్కొన్నారు. కుమారి అనంతన్ నాలుగుసార్లు శాసనసభకు, ఒకసారి పార్లమెంట్ సభ్యుడిగా ఎన్నో సేవలు అందించారని గుర్తుచేశారు. తండ్రిని కోల్పోయి దుఃఖంలో ఉన్న తమిళ సై కి, వారి కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలియజేశారు. అనంతన్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థించారు.

# సీనియర్ ఐఎఎస్ రోనాల్డ్ రోస్‌కు ఊరట

## తెలంగాణలో కొనసాగేలా క్యాట్ ఉత్తర్వులు

**హైదరాబాద్,ఏప్రిల్9(తెలంగాణ వీణ):**

సీనియర్ ఐఏఎస్ ఆఫీసర్ రోనాల్డ్ రోస్‌కు క్యాట్‌లో ఊరట లభించింది. రోనాల్డ్ రోస్ తెలంగాణలోనే కొనసాగేలా క్యాట్ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం రోనాల్డ్ రోస్.. ఏపీ ప్రభుత్వంలో ఆర్థికశాఖ కార్యదర్శిగా కొనసాగుతున్నారు. ఇక తెలంగాణ నుంచి రిలీవ్ అయ్యే ముందు రోనాల్డ్ రోస్.. విద్యుత్ శాఖ కార్యదర్శిగా కొనసాగారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం.. కేటాయించిన రాష్ట్రాల్లోరిపోర్ట్ చేయాలని ఐఏఎస్ అధికారులను గతేడాది అక్టోబర్‌లో డీవోపీటీ- ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ ఉత్తర్వులపై క్యాట్, హైకోర్టును ఆశ్రయించినా ఆయా ఐఏఎస్‌లకు ఊరట దక్కలేదు. దీంతో తెలంగాణ నుంచి ఏపీకి వెళ్లాల్సిన వాణిప్రసాద్, వాకాటి కరుణ, రొనాల్డ్ రోస్, ఆమ్రపాలి తెలంగాణ నుంచి రిలీవ్ అయ్యారు. వెంటనే ఏపీలో రిపోర్ట్ చేశారు. మొత్తానికి ఏడు నెలల తర్వాత క్యాట్‌లో రోనాల్డ్ రోస్‌కు ఊరట దక్కింది. తెలంగాణలోనే కొనసాగేలా క్యాట్ ఉత్తర్వులు జారీ చేసింది.

# మూడ్రోజుల పాటు ఈదురుగాలులతో వర్షాలు

## వాతావరణ విభాగం ప్రకటన

**హైదరాబాద్,ఏప్రిల్9(తెలంగాణ వీణ):**

భారత వాతావరణ విభాగం తాజాగా వాతావరణ పరిస్థితులపై కీలక అప్‌డేట్‌ను విడుదల చేసింది. ఏప్రిల్ 9 నుంచి 12వ తేదీ వరకు దక్షిణ దేశంలోని పలు రాష్ట్రాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు తెలిపింది. గంటకు 40-50 కి.మీ వేగంతో గాలులు వీస్తాయని, పలు ప్రాంతాల్లో పిడుగుపాటు- సంభవించే అవకాశం ఉందని హెచ్చరించింది. ఈ వర్ష సూచనల ప్రభావం కోస్తాంధ్ర, యానాం, తెలంగాణ, కేరళ, మాహే, కర్ణాటక రాష్ట్రాల్లో కనిపించనున్నట్లు- ఐఎండీ పేర్కొంది. సముద్ర తీర ప్రాంతాల్లో ఈదురుగాలులు, పిడుగుపాట్ల ప్రభావం ఉండే అవకాశముందని తెలిపింది. ఇక గుజరాత్, రాజస్థాన్ రాష్ట్రాల్లో వడగాలులు కొనసాగుతాయని ఐఎండీ అంచనా వేసింది. ఏప్రిల్ 9, 10 తేదీల్లో అసోం, మేఘాలయలలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండగా, ఏప్రిల్ 10న అరుణాచల్ ప్రదేశ్‌లో కూడా భారీ వర్షాలు పడే సూచనలు ఉన్నాయి. ఈ రోజు నుంచి ఏప్రిల్ 11వ తేదీ వరకు హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో తేలికపాటి వర్షాలు పడొచ్చని వాతావరణ శాఖ తెలిపింది. అదే విధంగా, వాయవ్య భారతదేశంలోని కొన్ని రాష్ట్రాల్లో ఏప్రిల్ 10న వర్ష సూచనలు ఉన్నాయి. నైరుతి, ఆగ్నేయ దిశల్లో ఏర్పడిన అల్పపీడనం రాబోయే 24 గంటల్లో పశ్చిమ మధ్య బంగాళాఖాతం మీదుగా వాయవ్యం, ఉత్తర దిశల వైపుగా కదిలే అవకాశం ఉందని ఐఎండీ పేర్కొంది. వర్షాలు, ఈదురుగాలులు, పిడుగుపాట్ల సమయంలో ప్రజలు బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని, అవసరమైన వేళల్లో మాత్రమే ప్రయాణాలు చేయాలని వాతావరణ శాఖ సూచించింది. అలాగే వ్యవసాయదారులు తమ పంటలను సంరక్షించేలా ముందు జాగ్రత్తలు తీసుకోవాలంటూ సూచించింది.

# గుర్తుతెలియని వ్యక్తి ఆస్పత్రిలో మృతి..

**తెలంగాణ వీణ న్యూస్ నిజామాబాద్ బ్యూరో**

నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సుమారు 20-30 ఏళ్ల మధ్యగల గుర్తుతెలియని వ్యక్తి కన్నుమూశారు. మృతుని ఒంటిపై తెలుపు నలుపు రంగు టీ షర్టు కలదు. మృతుని ఆచూకీ తెలిసినవారు ఆర్మూర్ పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని పోలీసులు తెలిపారు.



# మ్యాక్స్ వెల్ కు జరిమానా..


పంజాబ్ కింగ్స్ స్టార్ ఆల్ రౌండర్ గ్లెన్ మ్యాక్స్ వెల్ పై బీసీసీఐ కొరడా ఝుళిపించింది. మంగళవారం చెన్నై సూపర్ కింగ్స్ తో మ్యాచ్ సందర్భంగా క్రీడా పరికరాలను అవమానించి నందుకు గాను అతని మ్యాచ్ ఫీజులో 25 శాతం కోత విధించింది. ఐపీఎల్ ఆటగాళ్ల ప్రవర్తన నియామావళిలోని ఆర్టికల్ 2.2ను ఉల్లంఘించడం ద్వారా లెవల్ 1 నేరానికి పాల్పడినట్లుగా బీసీసీఐ తేల్చింది. దీంతో అతనికి శిక్ష విధించినట్లుగా తెలుస్తోంది. . ఇక మ్యాచ్ రిఫరీ విధించిన శిక్షను మ్యాక్స్ వెల్ ఒప్పుకోవడంతో దీనిప ఫర్దర్ గా ఎలాంటి హియరింగ్ ఉండబోదని తేల్చింది. ఇక ఉత్కంఠభరితంగా సాగిన ఈ మ్యాచ్ లో టాస్ నెగ్గి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన పంజాబ్ కింగ్స్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 219 పరుగులు చేసింది. యువ ఓపెనర్ ప్రియాంశ్ ఆర్య ఐపీఎల్ సెకండ్ ఫాస్టెస్ట్ సెంచరీ (42 బంతుల్లో 103, 7 ఫోర్లు, 9 సిక్సర్లు) చేసిన ఇండియన్ గా నిలిచాడు. బౌలర్లలో ఖలీల్ అహ్మద్ (2/45) ఉన్నంతలో కాస్త ఫర్వాలేదనిపించాడు. అనంతరం ఛేదనలో మొత్తం ఓవర్లన్నీ ఆడిన సీఎస్కే 5 వికెట్లకు 201 పరుగులు చేసింది. ఓపెనర్ డేవన్ కాన్వే స్లో ఫిఫ్టీ (49 బంతుల్లో 69 రిటైర్డ్ ఔట్, 6 ఫోర్లు, 2 సిక్సర్లు)తో కాస్త విసుగెత్తించాడు. లోకీ ఫెర్గూసన్ రెండు వికెట్లతో సత్తా చాటాడు. ఈ విజయంతో పంజాబ్ నాలుగో ప్లేస్ కు ఎగబాకింది. ఐపీఎల్ ప్రవర్తన నియమావళి ప్రకారం ఆర్టికల్ 2.2లో క్రికెటర్ పరికరాలు, బట్టలు, గ్రౌండ్ ఎక్విప్మెంట్ ఇతర వస్తువులను అగౌరవ పరచడం నేరం. అందుకు తగినశిక్ష ఉంటుంది. అలాగే ఇదే అర్టికల్ కింద వికెట్లను తన్నడం, లేదా నిర్లక్ష్య పూరితంగా ప్రవర్తించడం, అలాగే అడ్వర్టైజింగ్ బోర్డులు, బౌండరీ ఫెన్సులు, డ్రెస్సింగ్ రూం డోర్లు, అద్దాలు, కిటికీలు, ఇతర వస్తువులపై ప్రతాపం చూపించడం నిషిద్ధం. మ్యాక్స్ వెల్ తాజాగా ఇలాంటి పనికి పాల్పడినందుకుగాను ఐపీఎల్ యాజమాన్యం శిక్ష విధించినట్లు తెలుస్తోంది. ఇక ఈ సీజన్ లో పంజాబ్ తరపున ఆడతున్న మ్యాక్స్ వెల్ అంతంతమాత్రంగానే రాణిస్తున్నాడు. ఇప్పటివరకు నాలుగు మ్యాచ్ లు ఆడిన మ్యాక్సీ.. కేవలం 31 పరుగులు మాత్రమే చేశాడు. ఫస్ట్ గుజరాత్ టైటాన్స్ పై డకౌట్ అయిన మ్యాక్సీ.. లక్నో సూపర్ జెయింట్స్ పై బ్యాటింగ్ చేయలేదు. ఆ తర్వాత రాజస్థాన్ రాయల్స్ పై 30 పరుగులతో ఫర్వాలేదనిపించాడు. ఇక తాజాగా చెన్నైతో జరిగిన మ్యాచ్ లో కేవలం ఒక్క పరుగుకే ఆలౌటై, నిరాశపర్చాడు. అయితే స్పిన్నర్ గా మాత్రం ఫర్వలేదనిపిస్తున్నాడు. గుజరాత్ , లక్నో, చెన్నై ఒక్కో వికెట్ చొప్పున మూడు వికెట్లు తీశాడు. రాజస్థాన్ పై మాత్రం వికెట్లేమీ రాలేదు. ఓవరాల్ విధ్వంసక ప్లేయర్ గా పేరున్న తన నుంచి భారీ ఇన్నింగ్స్ ను పంజాబ్ యాజమాన్యం ఆశిస్తోంది.



# సొంత గడ్డపై పంజాబ్ కింగ్స్ విజయం

ఐపీఎల్? 2025లో భాగంగా చెన్నై సూపర్? కింగ్స్?తో జరిగిన మ్యాచ్?లో పంజాబ్? కింగ్స్? 18 పరుగుల తేడాతో పంజాబ్ విజయం సాధించింది. సొంతగడ్డపై పంజాబ్ కింగ్స్ సత్తా చాటింది. 220 పరుగుల టార్గెట్?తో బ్యాటింగ్ ఆరంభించిన చెన్నై 20 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 201 పరుగులకే పరిమితమైంది. డేవాన్ కాన్వే(69 రిటైర్డ్ అవుట్), శివమ్ దూబే 42, రచిన్ రవీంద్ర 36, ధోనీ 27 పరుగులు బాదాడు. పంజాబ్ బౌలర్లలో ఫెర్గూసన్ 2, మ్యాక్స్‌వెల్, ఠాకూర్ చెరో ఒక వికెట్ తీశారు. అంతకుముందు, టాస్? గెలిచి పంజాబ్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల కోల్పోయి 219 పరుగులు చేసింది. ఓపెనర్ ప్రియాంశ్ ఆర్య (103బీ 42 బంతుల్లో 7 ఫోర్లు, 9 సిక్సులు) శతకంతో విధ్వంసం సృష్టించాడు. మెరుపు షాట్లతో చెలరేగి జట్టు భారీ స్కోరు చేయడంలో కీలకపాత్ర పోషించాడు. లోయర్ ఆర్డర్ బ్యాటర్ శశాంక్ సింగ్ (52లిబీ 36 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్సులు) హాఫ్ సెంచరీ బాదాడు. ఎనిమిదో స్థానంలో వచ్చిన మార్కో యాన్సెన్ (34లిబీ 19 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సులు) మెరుపు షాట్లతో చెన్నై బౌలర్లపై విరుచుకు పడ్డాడు. ఓపెనర్ ప్రభ్‌సిమ్రన్ డకౌట్ కాగా.. తర్వాత వచ్చిన శ్రేయస్ అయ్యర్ (9), స్టొయినిస్ (4), నేహల్ వధేరా (9), మ్యాక్స్‌వెల్ (1) ఇలా వచ్చి అలా వెళ్లిపోయారు. సీఎస్కే బౌలర్లలో ఖలీల్ అహ్మద్ 2, అశ్విన్ 2, నూర్ అహ్మద్, ముకేశ్ చౌదరి చెరో వికెట్ తీశారు.





# వైరల్ అవుతున్న సీఎస్కే ఫ్యాన్ గర్ల్‌న క్యాప్చర్

ఐపీఎల్ మ్యాచ్?లు సీరియస్?గా జరుగుతుండగా.. కెమెరామెన్ అక్కడి ఆడియన్స్ భావోద్వేగాలు క్యాచ్ చేస్తూ ఉంటారు. అలా రీసెంట్?గా ఓ సీఎస్కే ఫ్యాన్ గర్ల్?ని క్యాప్చర్ చేశాడు. ఆ వీడియోలో ఆమె ఎక్స్?ప్రెషన్?ని చూసిన నెటిజన్లు వీడియోని తెగ వైరల్ చేసేశారు. అది ఆమెకు ఎంత రీచ్?ని తెచ్చిందంటే.. 500 మంది ఫాలోవర్లు కూడా ఉండని ఆమె ఇన్?స్టాగ్రామ్ లక్షల ఫాలోవర్స్?తో నిండిపోయింది. రోజురోజుకు ఆమెకు ఫాలోవర్లు పెరుగుతూనే ఉన్నారు. రీసెంట్?గా సీఎస్కే, రాజస్థాన్ రాయల్స్ మధ్య మ్యాచ్ జరిగింది. ఆ మ్యాచ్?లో మహేంద్ర సింగ్ ధోని అవుట్ అయినప్పుడు ఓ అమ్మాయి సీఎస్కే జర్సీలో స్పందించిన తీరు కెమెరామెన్ కంటికి చిక్కింది. అది అలా టెలికాస్ట్ అయ్యిందో లేదో.. వెంటనే ఆమె వీడియోను క్రికెట్? అభిమానులు నెటిజన్లు తెగ షేర్ చేసేశారు. ఈ వైరల్ అమ్మాయి పేరు ఆర్యప్రియ భూయాన్. గౌహతికి చెందిన ఈ 19 ఏళ్ల అమ్మాయి.. ఒక్క వీడియోతో సెలబ్రెటీ స్టైల్?లో ఫాలోవర్లను సొంతం చేసుకుంది. మ్యాచ్ జరిగి రోజులు గడుస్తున్నా.. ఆమెకు ఫాలోవర్ల సంఖ్య ఎక్కడా ఆగట్లేదు. సీఎస్కే ఫ్యాన్ గర్ల్? ఆర్యప్రియ భూయాన్?కి ధోని అంటే చాలా ఇష్టమని ఆమె ఇన్?స్టా చూస్తే తెలుస్తుంది. తాజాగా సీఎస్కే అభిమానులపై, ధోనిని ట్రోల్ చేయడంపై ఓ స్టోరి కూడా పెట్టింది. ఆర్యప్రియ సోషల్ మీడియాలో పెద్ద యాక్టివ్?గా ఉండదని ఆమె ఇన్?స్టా చూస్తే అర్థమవుతుంది. ఎందుకంటే ఆమె %జీబశ్రీఎ% 8, 2023 నుంచి ఇప్పటివరకు కేవలం 12 పోస్టులే చేసింది. ట్రావెలింగ్?కి సంబంధించిన ఫోటోలు మాత్రమే దానిలో ఉన్నాయి. అయినా సరే ఆమెకు ఫాలోవర్లలో క్రేజ్? మాత్రం తగ్గడం లేదు. ఆమె గురించి పాజిటివ్?గా కొందరు మీమ్స్ వేస్తుంటే మరికొందరు దానిని కాస్త నెగిటివ్?గా ట్రోల్? చేస్తున్నారు. సీఎస్కే ఫ్యాన్ గర్ల్.. మ్యారేజ్ మెటీరీయల్ మావా అంటూ కొందరు మీమ్స్ వేస్తున్నారు. క్రష్ లిస్ట్?లో పెట్టేద్దామంటూ మరికొందరు పోస్ట్?లు, వీడియోలు పెడుతున్నారు. మరికొందరేమో.. ఒక్క వీడియోతో లక్షల ఫాలోవర్లు ఏంట్రా బాబు అంటూ వీడియోలు చేస్తున్నారు. ఆమెను ఇమిటేట్ చేస్తూ.. నాకు కూడా ఫాలోవర్లు వస్తారా అని పోస్టులు పెడుతున్నారు. ఆ మధ్య కుంభమేళాకు వెళ్లి పుణ్యం తెచ్చుకోండిరా అంటే.. సోషల్ మీడియాలో పూసలు అమ్ముకునే మోనాలిసాను ఫేమస్ చేశారు. ఇప్పుడేమో ఈమెను ఫేమస్ చేశారంటూ.. ఇంత కక్కుర్తితో ఉన్నారేంట్రా అంటూ ట్రోల్స్ చేస్తున్నారు. ఎంతో కష్టపడి మేము కంటెంట్?లు చేస్తున్నా ఫాలోవర్లు రావట్లేదు.. ఒక్క వైరల్ వీడియోతో లక్షల్లో ఫాలోవర్స్ ఎలా వస్తున్నారంటూ షాక్ అవుతూ వీడియోలు పోస్ట్? చేస్తున్నారు. సోషల్ మీడియాలో ఎవరూ ఎప్పుడు స్టార్ అవుతారో చెప్పలేము.




# రిటైర్మెంట్ పై ఆటగాళ్లే నిర్ణయం తీసుకోవాలి


## ఇంగ్లాండ్ మాజీ ప్లేయర్ మొయిన్ అలీ

ఆటగాళ్ల వయసు, రిటైర్మెంట్ పై ఇంగ్లాండ్ మాజీ ప్లేయర్ మొయిన్ అలీ కీలక వ్యాఖ్యలు చేశాడు. తాజాగా ఒక మీడియాతో మాట్లాడుతూ.. పెద్ద ఫాలోయింగ్, ఫ్యాన్ బేస్ ఉందని, పరుగులు చేయకున్నా జట్టులో కొనసాగడం కరెక్టు కాదని వ్యాఖ్యానించాడు. ఇటీవల కొంతమంది ప్లేయర్లు వయసు మీరినా రిటైర్మెంట్ ప్రకటించడానికి ఇష్టపడటం లేదు. ముఖ్యంగా టెస్టుల్లో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవీంద్ర జడేజా వరుసగా విఫలం అవుతున్నప్పటికీ, రిటైర్మెంట్ ప్రకటించడం లేదు. జట్టుకు భారంగా మారుతున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అలాగే ఐపీఎల్లో 43 ఏళ్ల వయసులో కూడా రిటైర్మెంట్ ప్రకటించకుండా ఆడుతున్న మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీపై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. తొమ్మిదో నెంబర్లో బ్యాటింగ్ కు దిగి ఇటీవల తీవ్రంగా విమర్శల పాలయ్యాడు. అలాగే గెలవడం కోసం కాకుండా, చివర్లో కొన్ని బౌండరీలు బాదీ, జట్టులో చోటు కోసం ప్రయత్నిస్తున్నాడనే చర్చ జరుగుతోంది. అలాగే రోహిత్ శర్మ వరుసగా విఫలం అవుతుండటపై కూడా విమర్శలు వస్తున్నాయి. ముంబై ఇండియన్స్ కు సరైన ఆరంభాలు రాకపోవడానికి కారణం రోహితేనని పలువురు ఆరోపిస్తున్నారు. అయితే ఐపీఎల్ లాంటి టోర్నీల్లో రిటైర్మెంట్ ప్రకటన ఆటగాళ్ల వ్యక్తిగత ఇష్టమని, ఫ్రాంచైజీకి ఇబ్బంది లేనంతకాలం వాళ్లు కొనసాగవచ్చునని పేర్కొన్నాడు. ఫ్రాంచైజీ క్రికెట్ అనేది ప్రైవేట్ ఆటని, అందులో ఆటగాళ్ల వ్యక్తిగత ఇష్టయిష్టాలే కీలకపాత్ర పోషిస్తాయని పేర్కొన్నాడు. అయితే అంతర్జాతీయ క్రికెట్ విషయానికి వస్తే మాత్రం ఈ తేడా వేరుగా ఉంటుందని తెలిపాడు. దేశం ముఖ్యమని, తాను అందుకే జాతీయ జట్టుకు రిటైర్మెంట్ ప్రకటించి, ఐపీఎల్ లాంటి లీగ్ ల్లో ఆడుతున్నాని పేర్కొన్నాడు. జాతీయ జట్టులో కొనసాగడంపై ఆటగాళ్లే నిర్ణయం తీసుకోవాలని మొయిన్ అలీ సూచించాడు. ఆటకు తగినట్లుగా తమ శరీరం సహకరించనప్పుడు వైదొలగడం మేలని వ్యాఖ్యానించాడు. ఎందుకంటే వ్యక్తిగత విషయాల కంటే దేశమే ప్రధానమని, తమ కంటె మెరుగ్గా ఆడుతున్న ఆటగాళ్ల కోసం వైదొలగాలని సూచించాడు. ఇలాంటి నిర్ణయం తీసుకుంటున్నప్పుడు, ఫ్యాన్ బేస్ లాంటి విషయాల కంటే ఆటతీరునే ప్రమాణికంగా తీసుకోవాలని పేర్కొన్నాడు. దేశం కోసం ఆలోచించేటప్పుడు స్వార్థ పూరితంగా కాకుండా వాస్తవిక ధోరణితో, సానుకూల దృక్పథంతో ఆలోచించాలని పేర్కొన్నాడు. ప్రస్తుతం మొయిన్ అలీ కోల్ కతా నైట్ రైడర్స్ జట్టుకు ప్రాతినిథ్యం వహిస్తున్నాడు. అటు స్పిన్నర్ గాను, ఇటు లెఫ్టాండర్ బ్యాటర్ గాను తను బరిలోకి దిగగలడు. ఐపీఎల్లో చెన్నై సూపర్ కింగ్స్, కేకేఆర్ తదితర జట్లకు తన ప్రాతినిథ్యం వహించాడు.

# అజిత్ ఇచ్చిన ధైర్యమే ముందుకు నడిపించింది

సీనియర్ నటుడు అజిత్‌ను కలిసిన తర్వాత తన జీవితమే మారిపోయిందన్నారు దర్శకుడు అధిక్ రవిచంద్రన్. ఆయన తెరకెక్కించిన 'గుడ్ బ్యాడ్ అగ్లీ' ఏప్రిల్ 10న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈసందర్భంగా ఓ ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ అజిత్‌పై ప్రశంసలు కురిపించారు. 22 ఏళ్ల దర్శకుడిగా తొలి సినిమాను తెరకెక్కించాను. ఆ తర్వాత ఓ సినిమా (అన్బానవన్ అసరాధవన్) ఫ్లాప్ అయింది. ఆ సమయంలో అజిత్ తప్ప నాకెవ్వరూ ధైర్యం చెప్పలేదు. ఆయన ఇచ్చిన మద్దతు ఎప్పటికీ మర్చిపోలేను. అప్పటినుంచి నా ఆలోచనల్లో మార్పు వచ్చింది. అప్పటితో పోలిస్తే ఇప్పుడు





ఎన్నో విషయాలు తెలుసుకున్నాను. ప్రేక్షకులు ఎలాంటి సినిమాలను ఆదరిస్తారో అర్థమైంది. 'గుడ్ బ్యాడ్ అగ్లీ' తెరకెక్కించే సమయంలో ఆయన గురించి మరింత తెలుసుకునే అవకాశం వచ్చింది. ఆయన చుట్టూ ఉండే వ్యక్తులతో ఎలా వ్యవహరిస్తారో తెలుసుకున్నాను. ఆయన ఒక లెజెండ్. ఎవరినీ బాధపెట్టరు. ఎవరి గురించి చెడుగా మాట్లడరు. ఆయన కోసం ఎన్నో కాస్ట్యూమ్స్ తయారుచేశాం. వాటిని ఎంతో ఓపికగా ధరించారు' అని చెప్పారు. అజిత్‌కుమార్ హీరోగా అధిక్ రవిచంద్రన్ తెరకెక్కించిన 'గుడ్ బ్యాడ్ అగ్లీ' కోసం సినీప్రియులు ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే విడుదలైన –ట్రైలర్, పాటలు సినిమాపై అంచనాలు పెంచేశాయి. అజిత్, త్రిషల మధ్య సంభాషణలు ఆకట్టు–కునేలా ఉన్నాయి. తాజాగా ఈ సినిమాలోని 'గాడ్ బ్లస్ యూ' అంటూ సాగే రెండో పాటను చిత్రబృందం విడుదల చేసింది.


## అవును..నేను

# ఒంటరినే: తమన్నా

అవును...నేను ఒంటరినే అంటూ తమన్నా భాటియా సమాధానం ఇచ్చారు. తమన్నా వ్యక్తిగత జీవితం విషయానికి వస్తే.. ఆమె కొన్నేళ్లుగా విజయ్ వర్మతో ప్రేమలో ఉన్న విషయం తెలిసిందే. వారిద్దరూ విడిపోయినట్లు కొన్ని రోజుల నుంచి వార్తలు వస్తున్నాయి. పెళ్లి విషయంలో ఇద్దరి మధ్య అభిప్రాయ బేధాలు తలెత్తాయని, అందుకే బ్రేకప్ చెప్పేసుకున్నారని తెలుస్తోంది. అయితే, బ్రేకప్ వార్తలపై వీరిద్దరూ ఎక్కడా స్పందించలేదు. 'ఓదెల 2'ప్రమోషన్స్‌లో ఫుల్ బిజీగా పాల్గొంటున్న నటి తమన్నా తాజాగా జరిగిన ట్రైలర్ విడుదల ప్రచార కార్యక్రమంలో ఆసక్తికర ఘటన చోటుచేసుకుంది. నటుడు విజయ్ పేరును పరోక్షంగా ప్రస్తావిస్తూ ఒక విలేకరి తమన్నాను ప్రశ్నించారు.దీనిపై ఆమె తనదైన శైలిలో స్పందించారు. విజయ్ అనే పేరు ఎక్కడా రాకుండా ఆమె బదులిచ్చారు. కార్యక్రమంలో తమన్నాతోపాటు– ఇతర చిత్రబృందం పాల్గొంది. ఇందులోభాగంగా ఓ విలేకరి.. మంత్రాలు, తంత్రాలు ఉపయోగించి మీరు ఎవరిమీదనైనా విజయం సాధించాలను కుంటున్నారా అని ప్రశ్నించింది. దీనిపై తమన్నా స్పందిస్తూ.. 'మంత్ర, తంత్రాలతో అలాంటిది జరుగుతుందంటే నేను నమ్మను. ఒకవేళ అదే నిజమైతే మీపై ప్రయోగిస్తా. అందరూ నా చేతుల్లో ఉంటారు. నేను చెప్పింది వింటారు. నేను ఏం చెబితే అదే రాసుకుంటారని ఆమె సరదాగా బదులిచ్చారు. దీనికి సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. విజయ్ పేరు ప్రస్తావించ డానికి కూడా తమన్నా ఇష్టం చూపించడం లేదని మాట్లాడుకుంటున్నారు. అనంతరం ఆధ్యాత్మిక జీవనం గురించి తమన్నా మాట్లాడారు. 'జీవితంలో మనకు ఎలాంటి సమస్య ఎదురైనా దానినుంచి బయట పడేందుకు ఎదుటి వ్యక్తులపై ఆధారపడాలను కుంటాం. ఆవిధంగా వారి నుంచి మనం సపోర్ట్ పొందుతాం. కానీ, ఆధ్యాత్మిక ప్రయాణంలో నేను ఒక విషయాన్ని నేర్చుకున్నా. ఆనందం లేదా బాధ మన చేతుల్లోనే ఉండాలి. ప్రశ్న ఏదైనా లోతుగా ఆలోచిస్తే సమాధానం కూడా దొరుకుతుందని ఆమె చెప్పారు. 2022లో విడుదలైన 'ఓదెల రైల్వేస్టేషన్'కు కొనసాగింపుగా 'ఓదెల 2' సిద్ధమైంది. ఇందులో తమన్నా శివశక్తిగా కనిపించనున్నారు. అశోక్ తేజ దర్శకుడు. ఏప్రిల్ 17న ఈ సినిమా విడుదల కానుంది.

# లెనిన్‌గా వస్తోన్న అక్కినేని ఖిల్

అఖిల్ అక్కినేని హీరోగా, మురళీ కిషోర్ అబ్బురు దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'లెనిన్'. అక్కినేని నాగార్జున, సితార ఎంట్టంల్గ÷న్మెంట్స్ నాగవంశీ నిర్మాతలుగా వ్యవహరిస్తున్న ఈ సినిమాకు తాజాగా 'లెనిన్' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. అఖిల్ పుట్టిన రోజును పురస్కరించుకుని లెనిన్ టైటిల్ గ్లింప్స్ న ం విడంుదల చేశారం.



ప్రేమ కన్నా ఏ యుద్ధం హింసాత్మకమైనది కాదు.. అనే ట్యాగ్‌లైన్‌తో రూపొందిన ఈ సినిమా గ్లింప్స్ చూస్తుంటే లవ్, యాక్షన్, రొమాన్స్, డివోషనల్ అంశాలతో తెరకెక్కించినట్టు– క్లియర్‌గా అర్థమవుతుది. ముఖ్యంగా తమన్ బ్యాగ్రౌండ్ స్కోర్ అదిరిందనే చెప్పాలి. ఇదిలా ఉండగా లెనిన్ టైటిల్ గ్లిమ్స్ సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. యూట్యూబ్ లో టాప్ లో ట్రెండింగ్ అవుతోంది. ఈ విషయాన్ని మూవీ టీమ్ సోషల్ మీడియా ద్వారా తెలిపింది. అఖిల్ ను మునుపెన్నడు చూడని లుక్ లో కనిపించడం అటు ఫ్యాన్స్ తో పాటు– సినీ ప్రేక్షకుల నుండి అద్భుతమైన రెస్పాన్స్ వస్తోంది. ఇక శ్రీలీల ఈ మూవీలో హీరోయిన్‌గా నటిస్తున్న విషయం తెలిసిందే. శ్రీ లీల ఈ సినిమాలో డిఫరెంట్‌గా రెండు జడలలో కనిపించింది. వరుస డిజాస్టర్స్ తర్వాత అటు అఖిల్ ఇటు శ్రీ లీల చేస్తున్న ఈ సినిమాతో సాలిడ్ హిట్ ఇస్తారని ఇరువురి ఫ్యాన్స్ సోషల్ మీడియాలో కామెంట్స్ చేస్తున్నారు.,

# ఎన్టీఆర్,ప్రశాంత్ నీల్ కాంబో

## 22 నుంచి షూటింగ్‌లోకి జూనియర్

టాలీవుడ్ అగ్ర కథానాయకుడు యంగ్ టైగర్ ఎన్టీఆర్, కేజీఎఫ్, సలార్ చిత్రాల దర్శకుడు ప్రశాంత్ నీల్ కాంబోలో ఒక సినిమా రాబోతున్న విషయం తెలిసిందే. ర ఈ ప్రాజెక్ట్‌ను మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్, ఎన్టీఆర్ ఆర్ట్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఎన్టీఆర్ 31గా ఈ ప్రాజెక్ట్ రాబోతుంది. ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్ శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్నది. ఇప్పటికే హైదరాబాద్‌లోని పలు లొకేషన్స్‌లో ప్రశాంత్ నీల్ కీలక సన్నివేశాలను చిత్రీకరించారు. అయితే తాజాగా ఈ మూవీ షూటింగ్‌కి సంబంధించి సాలిడ్ అప్‌డేట్‌ను ప్రకటించారు మేకర్స్. ఎన్టీఆర్ ఎప్పుడెప్పుడు ఈ మూవీ సెట్స్‌లో అడుగుపెట్టబోతున్నాడని అభిమానులు ఎదురుచూస్తుండగా.. వారికి గుడ్ న్యూస్ చెబుతూ.. ఈ నెల 22 నుంచి తారక్ ఈ మూవీ షూటింగ్‌లో పాల్గొంటారని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఇక ఈ క్రేజీ అప్‌డేట్‌తో ఎన్‌టీఆర్ అభిమానులు ఫుల్ ఖుషీ అవుతున్నారు. పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా రూపొందనున్న ఈ సినిమాకు రవి బస్రూర్ సంగీతం అందించనున్నారు.




# వరుస ఫెయిల్యూర్స్‌తో కావ్య థాపర్ సైలెంట్



గత ఏడాది బాగా హడావుడి చేసిన బ్యూటీ కావ్య థాపర్ ఈ ఏడాది సైలెంట్ అయ్యింది. ఫ్లాప్స్ ఆమె కెరీర్ పై గట్టి దెబ్బే వేశాయి. స్టార్ హీరోలతో జోడీ కట్టినప్పటికీ ఇప్పుడు ఛాన్సుల కోసం వెయిట్ చేస్తోంది. ఈ మాయ ప్రేమేమిటోతో టాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చిన కావ్య బేబీ ఈ ఏడేళ్లలో పది సినిమాలు కూడా చేయలేకపోయింది. కోలీవుడ్, బాలీవుడ్‌లోకి స్టెప్ ఇన్ అయినా పెద్దగా కలిసి వచ్చిందీ ఏమీ లేదు. ఏక్ మిని కథ, పిచ్చైకారన్ చిత్రాల్లో మంచి ఫెర్ఫామెన్స్ చూపించడంతో టాలీవుడ్ స్టార్ హీరోలతో నటించే ఛాన్సులు కొల్లగొట్టింది కావ్య. అప్పటి వరకు ఏడాదికి ఒక్క మూవీ చేసుకుంటూ వచ్చిన భామ లాస్ట్ ఇయర్ నాలుగు సినిమాలతో పలకరించింది. రవితేజ ఈగల్, సందీప్ కిషన్ ఊరు పేరు భైరవకోన, రామ్ డబుల్ ఇస్మార్ట్, గోపీచంద్ విశ్వమ్‌లో గ్లామరస్ రోల్‌లో కనిపించింది కానీ ఊరు పేరు భైరవ కోన మినహా మిగిలివన్నీ డిజాస్టర్లు. ఈ హ్యాట్రిక్ ఫ్లాప్స్ ఆమె కెరీర్‌పై గట్టి దెబ్బేశాయి. పేలవమైన స్కిప్ట్స్ కావ్యను ఫేడవుటుకు దగ్గర చేశాయి. విశ్వం తర్వాత కాస్త గ్యాప్ తీసుకునేందుకు వెకేషన్స్‌కు వెళ్లిన కావ్య థాపర్ మళ్లీ కెరియర్ పై ఫోకస్ చేస్తోంది. ఓ సినిమాకు కమి–టైనట్లు– టాక్. ధమాకా దర్శకుడు త్రినాథ రావు నక్కిన అప్ కమింగ్ ప్రాజెక్టులో ఓకే అయినట్లు– టీఎఫ్ఐలో బజ్ నడుస్తోంది.

Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written